# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

బుధవారం, అక్టోబర్ 23, 2024 | సంపుటి - 20 | సంచిక 28 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

**భయపెట్టేందుకే కొందరు నకిలీ ఇ-మెయిల్స్**

**అప్రమత్తం అయిన పోలీసులు.. దుండగుల కోసం ఆరా**

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఉన్న సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. కేవలం భయపెట్టేందుకే కొందరు నకిలీ ఇ-మెయిల్‌ను పంపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కొన్ని పాఠశాలల గదుల్లో పేలుడు పదార్థాలు ఉంచామని, ఉదయం 11 గంటల్లోపు అన్ని స్కూళ్లను ఖాళీ చేయాలని దుండగులు అందులో హెచ్చరించారు. 2లో






### సవాళ్ల సమయంలోనూ

# అభివృద్ధి బాట

**నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత**

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి**

న్యూఢిల్లీ : ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు..

మిగతాది 2లో





బీజేపీ అపర చాణక్యుడిగాకేంద్ర హోంమంత్రి అమిత్ షా 60వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

# అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

**62వ ఏట అడుగిడిన హోంమంత్రి**

**మోడీతో విడదీయరాని బంధం ఏర్పాటు**

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ అమిత్ షా బంధం కాంఇంగా ప్రతి ఒక్కొ అభినందనలు తెలుపు తున్నారు. గుజరాత్‌కు చెందిన అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. అతను గుజరాతీ వ్యాపారి కుటుంబానికి చెందినవాడు. షా మెహసా నాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత బయోకెమిస్టీ చదవడానికి అహ్మదాబాద్ వచ్చాడు. షా ఇక్కడ నుండి బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేసాడు. అతని వ్యాపారంలో తన తండ్రికి కూడా సహాయం చేశాడు. సహకార బ్యాంకుల్లో స్టాక్ బ్రోకర్‌గా కూడా పనిచేశాడు. అది 1995, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను 121 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఈ విజయంలో పార్టీ కార్యదర్శి నరేంద్ర మోదీ అవిశ్రాంత కృషికి ప్రతిఫలం లభించింది. సీనియర్ నేత కేశుభాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. మిగతా 2లో

# రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

**రష్యాకు చేరుకున్న ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల రష్యా పర్యటనకు బయల్దేరారు. రష్యాలోని కజాన్‌లో 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు..

2లో



### శాంతిభద్రతలపై వివేకంతో

# ఆలోచించండి

**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛ నివ్వాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. మిగతా 2లో

## బంగాళాఖాతంలో వాయుగుండంగా అల్పపీడనం

**తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం**

**వంద కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు**

**ఉభయ తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన**



2లో

హైదరాబాద్ : ఈనెల 23,24వ తేదీల్లో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడనుందని వెల్లడించింది. రెండు రోజుల పాటు ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది.



### ఎన్ఐసికి ధరణి పోర్టల్

# నిర్వహణ బాధ్యత

**మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత**

**పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు**

**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు**

**ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు**

**ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్**

హైదరాబాద్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్‌లైన్‌లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు 2లో

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రం లోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పని తీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది.

## కాళేశ్వరంపై నేటినుంచి క్రాస్ ఎగ్జామినేషన్

హైదరాబాద్ : కాళేశ్వరం వ్యవహారంలో బుధవారం నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఉన్నతాధికారులను న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. గతంలో విచారణ చేసిన వారిని కూడా మళ్లీ పిలవనున్నారు. ఈనెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగనుంది. మంగళవారం నీటిపారుదలశాఖ అధికారులతో మిగతా 2లో




### పార్లమెంట్ తరహాలో

# అసెంబ్లీ సెంట్రల్ హాల్

**కెటిఆర్ ఇఆర్సి వద్దకు వెళ్లడం జోక్**

**ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్ : పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. మిగతా 2లో

# చంద్రబాబుది ఎప్పుడూ ముందు చూపే



**భవిష్యత్ గురించే ఆయన ఆలోచనలు**

**1995లోనే విజన్ 20 గురించి చెప్పారు**

**ఆనాడు బాబు కృషి వల్లనే హైదరాబాద్ అభివృద్ధి**

**ఇవాళ డ్రోన్ టెక్నాలజీ గురించి ఆలోచన చేస్తున్నారు**

**టెక్నాలజీ అభివృద్ధిపై బాబు ఎప్పుడూ విజినరీయే**

**డ్రోన్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి రామ్మోమన్ పొగడ్తలు**

అమరావతి : సీఎం చంద్రబాబు ఎప్పుడూ కొత్త కొత్త ఆలోచనలు చేస్తుంటారని, భవిష్యత్ ఎలా ఉంటుందో ముందే ఊహిస్తారని డ్రోన్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. యువతతో పోటీపడి ఆయన పనిచేస్తుంటారు. నూతన సాంకేతికత వినియోగంపై చర్చలు జరుపుతుంటారు. దేశాభివృద్ధికి ఎప్పుడూ ఆలోచనలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ. 2లో

# సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. 'చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది' అని ఆర్థిక మంత్రి అన్నారు. యూన్గి÷డ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ఎ÷–లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

# సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

ఇదిలా ఉంటే.. ఆదివారం ఉదయం దిల్లీలోని రోహిణి ప్రాంతంలో ఉన్న సీఆర్‌పీఎఫ్ పాఠశాల సమీపంలో భారీ పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. పేలుడు తీవ్రతకు ఆ ప్రాంతంలో దట్టమైన పొగ వ్యాపించింది. పాఠశాల గోడ కూలిపోవడంతోపాటు సమీపంలో ఉన్న దుకాణాలు, కార్లు దెబ్బతిన్నాయి. సమీపంలోని మట్టి, అక్కడ గుర్తించిన తెల్లని పౌడర్ నమూనాలనూ ల్యాబ్‌కు పంపించారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ) ఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టాయి. ఇక్కడ ఎన్ఎస్‌జీ రోబోలను మోహరించింది. ఇటీవలికాలంలో బాంబు బెదిరింపులు ఓ సమస్యగా మారాయి. గత కొద్దిరోజులుగా విమానయాన సంస్థలకు ఈ బూటకపు సందేశాలు ఎక్కువయ్యాయి. దాంతో విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇటు ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. విమానయాన భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బెదిరింపులకు పాల్పడేవారిని స్గో÷÷–ల జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు.

# శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి

హైదరాబాద్ : ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు. రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవటం, పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటంతోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకొనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు.

# కాళేశ్వరంపై నేటినుంచి క్రాస్ ఎగ్జామినేషన్

ఆయన సమావేశ మయ్యారు. వీలైనంత త్వరగా తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. ఆనకట్టలు నిర్మించిన సంస్థల ప్రతినిధులనూ జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులు, సంస్థల లావాదేవీల వివరాలను కమిషన్ పరిశీలించనుంది. అఫిడవిట్ దాఖలు చేసిన వి. ప్రకాశ్‌ను కూడా విచారించనుంది. ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారణంగా విచారణ జరగనుంది.

# పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో త్వరలోనే వారి బండారం బయటపడుతుందని అన్నారు. అప్పుడు వారి రాజకీయ జీవితం క్లోజ్ అనినారు.

# హింసను ప్రేరేపించేలా సిఎం రేవంత్ మాటలు

## బంజారాహిల్స్ స్టేషన్‌లో ఎర్రోళ్ల ఫిర్యాదు

హైదరాబాద : కేటీఆర్, హరీశ్‌రావును బుల్డోజర్లతో తొక్కిస్తానని సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు పాల్పడటంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిపై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డి బెదిరింపులతో తమ నాయకుల భద్రతపై తమకు ఆందోళన కలుగుతున్నదని పేర్కొన్నారు. హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేసిన అనంతరంఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా ముఠా నాయకుడిగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. పాలన చేతకాక అసహనంతో అశాంతి లేపే కుట్రకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. రేవంత్ వాడుతున్న ఆటవిక భాష శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోందని అన్నారు. వీపు చింతపండు చేస్తా.. బుల్డోజర్లు ఎక్కించి తొక్కుతా అని మా నేతలు కేటీఆర్, హరీశ్ రావులను ఉద్దేశించి రేవంత్ మాట్లాడుతున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా.. రేవంత్ బండ బూతులు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పోస్టు పెడితేనే మా సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదుచేస్తున్నారని ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. తొక్కుతా చంపుతా అంటూ సీఎం స్థాయిలో బజారు భాష మాట్లాడం వల్ల కింది స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలను హింస చేయడానికి ప్రేరేపిస్తున్నారని అన్నారు. సీఎం భాష వల్లే మా నేతలపై దాడులు జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. ఖమ్మంలో హరీశ్ రావుపై, ముషీరాబాద్ లో కేటీఆర్ పై, కొండాపూర్ లో కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడులు రేవంత్ చేయించిన దాడులే అని తెలిపారు. రేవంత్ తన తీరు మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయనే భాధ్యత వహించాలని హెచ్చరించారు.

# అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

ముఖ్యమంత్రి పదవికి మరో పోటీదారు శంకర్ సింగ్ వాఘేలా ఈ నిర్ణయం నచ్చలేదు. ఎమ్మెల్యేల నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ సీఎం, ఉప ముఖ్యమంత్రి కాలేకపోయారు. వాఘేలా తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో బీజేపీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగింది. 1995లో నరేంద్రమోడీని గుజరాత్ నుంచి ఢిల్లీకి రీకాల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో, పార్టీ హైకమాండ్ నుండి చాలా మంది సహచరుల వరకు అందరూ నరేంద్ర మోడీని విడిచిపెట్టినప్పటికీ, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఆయనతో ఉన్నారు.. అయనే అమిత్ షా. అక్కడి నుంచి వారి స్నేహం మరింతగా పెరిగింది. సోహ్రాబుద్దీన్ బూటకపు ఎన్‌కౌంటర్ ఆరోపణల కారణంగా 2010లో అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2010 జూలై 25న సీబీఐ అరెస్టు చేసింది. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. షా జైలుకు వెళ్ళిన తరువాత, మోదీ అతనిని జైలు నుండి బయటకు తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో షా కుటుంబానికి మోదీ అండగా నిలిచారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా అమిత్ షా గుజరాత్‌లో అడుగుపెట్టకుండా నిషేధం విధించారు. అయితే ఈ కేసులో అమిత్ షాకు క్లీన్ చిట్ లభించింది. ఈ రెండు ఘటనలు మోదీ, షా మధ్య స్నేహం బంధం బలపడింది. అప్పటినుంచి మోడీ సిఎం కావడంతో ఇక తిరుగులేకుండా పోయింది. ఇద్దరి మధ్య బంధం బలోపేతం అయ్యింది. గుజరాత్ నుంచి కేంద్రానికి ఇద్దరూ దిగుమతి అయ్యారు. మోడీతోపాటే కేబినేట్‌లో షా చోటు దక్కించుకున్నారు.

# బంగాళాఖాతంలో వాయుగుండంగా అల్పపీడనం

తీరం వైపు వెళ్లే కొద్దీ తుఫాన్ మరింత బలపడనున్నట్లు అధికారులు తెలిపారు. తుఫాను తీరందాటే సమయంలో గంటకు 100–110 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం అక్టోబరు 24, 25న పూరీ, సాగర్ ద్వీపం మధ్య తీరం దాటే అవకాశం ఉందని ఈ ప్రభావంతో అనకాపల్లి విజయనగరం, మన్యం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అల్లూరి జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు, మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కూర్మనాథ్ తెలిపారు. అలాగే తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుందని.. పారాదీప్‌కు 700 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి తూర్పు మధ్య బంగాళాఖాతంలో బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ వరకు తీవ్ర తుఫానుగా మారుతుందని హెచ్చరించింది. అదే రోజు రాత్రి, 25న ఉదయం ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వస్తాయని.. గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. అలాగే, ఉపరితల ద్రోణి వాయుగుండం నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

# ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత

అయినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూము లు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో పాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 22లో ఈ జాయింట్ మీటింగ్ ఉంటుందని వివరించింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు పక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే పక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలి పోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# చంద్రబాబుది ఎప్పడూ ముందు చూపే

ప్రపంచంలోని అన్ని దేశాలు భారత్ సాధిస్తున్న అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. దేశంలో 74 ఎయిర్‌పోర్టుల నుంచి గత పదేళ్లలో 157కు పెరిగాయి. వచ్చే 20 ఏళ్లలో 200కుపైగా ఎయిర్‌పోర్టులు వస్తాయి. విమానాల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతోందని అన్నారు. దేశంలో మొదటిసారి డ్రోన్ సమ్మిట్ ఢిల్లీ బయట జరుగుతోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. నేను మంత్రిని అయ్యాక చాలా మంది ముఖ్యమంత్రులు ఎయిర్‌పోర్టులు, హెలిపోర్టుల గురించి అడిగారు. అయితే ఏపీ ముఖ్యమంత్రి మాత్రం ఎయిర్‌పోర్టులతో పాటు కనెక్టివిటీ, డ్రోన్‌ల ప్రాధాన్యం గురించి మాట్లాడారని తెలిపారు. అయితే చంద్రబాబు మాత్రం అందుకు భిన్నమని అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. అందుకు డ్రోన్ సమ్మిట్ ఏర్పాటే నిదర్శనమని అన్నారు. ఇంత మంచి వాతావరణంలో డ్రోన్ సమ్మిట్ కోసం ఏర్పాటు చేయడం పట్ల ఏపీ ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ భవిష్యత్తును విజన్ చేసి విజన్ 2020 గురించి ఆలోచించారని.. 1996 నాడే ఆయన 2020 గురించి ఆలోచించారని తెలిపారు. వచ్చే ఎన్నికల గురించి చంద్రబాబు ఆలోచించరని.. భవిష్యత్తును ఊహిస్తారని చెప్పారు. అందుకే హైదరాబాద్ అన్ని రంగంగాల్లో నేడు అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. 1996లో చంద్రబాబు హైదరాబాద్ గురించి ఎలా మాట్లాడారో అలాగే ఇప్పుడు అదే జీల్‌తో డ్రోన్ గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో క్యాబినెట్ మినిస్ట్రీలో ఒక యువకుడికి అవకాశం ఇవ్వాలని భావించి.. తనకు కేంద్రమంత్రి పదవి ఇచ్చారని చెప్పుకొచ్చారు. డ్రోన్ నెట్‌వర్క్‌లో ఎంతో పొటన్షియల్ ఉందని ఆయన గుర్తించారన్నారు. విజయవాడలో వరదల సమయంలో డ్రోన్‌లను సహాయ కార్యక్రమాలకు, ఫుడ్ సప్లైకి వాడారన్నారు. డ్రోన్ ద్వారా ఆహారం, పాలు, మందులు అందించారని తెలిపారు. డ్రోన్‌లను ఇలా వాడడాన్ని ప్రధాని మోడీ కూడా చూసి ఆనందించారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇండియాను ప్రపంచంలోనే గొప్ప పొజిషన్‌లో నిలిపారని కొనియాడారు. ఇండియాను చూసి నేర్చుకోవాలని వివిధ దేశాల నాయకులు అనుకుంటున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా సివిల్ ఏవియేషన్‌లో ఎన్నో అద్భుతాలు జరిగాయన్నారు. డ్రోన్‌లో వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానం వచ్చిందన్నారు. ఇలాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీకి తేవాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తారన్నారు. ఈ డ్రోన్ సెక్టర్‌లో ఇక్కడి వారు ముందుకు రావాలని.. నిర్మాణాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అందుకే డ్రోన్ రూల్స్ 2021ను చాలా సరళతరం చేశామని వెల్లడించారు. దీనికి అదనంగా డ్రోన్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తున్నామని.. డ్రోన్ ఇండస్ట్రీపై మరింత రీసెర్చి జరగాలనేది తమ అభిమతమన్నారు. 26,500 డ్రోన్‌లు రిజిస్టర్ అయి ఉంటే ప్రధాని దాన్ని లక్షకు చేర్చాలని చెప్పారన్నారు. డ్రోన్ దీదీ ప్రోగ్రాం ద్వారా దేశంలో మహిళలకు ఉపాధి కూడా కలుగుతోందన్నారు. ఏపీ ఇప్పుడు డ్రోన్ పాలసీని రూపొందిస్తోందని.. అందరితో మాట్లాడి దాన్ని రూపొందించడంతో ఇదే బెస్ట్ పాలసీ అవుతుందని స్పష్టం చేశారు. 6000 మంది కంటే ఎక్కువ మంది ఈ ఈవెంట్‌లో పాల్గొనాలని ఉత్సాహం చూపారన్నారు. ఇండియాలోనే కాదు ప్రపంచానికే ఏపీ డ్రోన్ హబ్‌గా మారాలని కోరుతున్నానని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

ప్రపంచాభివృద్ధి, భద్రతపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇందులో పాల్గొంటారు.బ్రిక్స్‌కు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ బ్రిక్స్ సదస్సులో పలువురు నేతలను కలుసుకుంటానని చెప్పారాయన. పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని మోదీ ట్వీట్‌లో తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అంతేకాకుండా విడివిడిగా కూడా పలువురు నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.. ఈ సమ్మిట్ లో యుద్ధం సహా పలు కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, భద్రతపై చర్చించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రసంగంపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాని మోదీ నాలుగు నెలల్లో రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఈ ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. యుక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత మాస్కోలో ప్రధాని తొలిసారి పర్యటించారు. రష్యాలోని భారత సంతతి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్ వేదికగా జరిగే 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటున్నారు. 2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు బ్రిక్ గ్రూపును ప్రారంభించాయి. 2010లో దక్షిణాఫ్రికా చేరిన తరువాత అది బ్రిక్స్‌గా మారింది. ఈ ఏడాది జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కూడా చేరాయి. దీంతో బ్రిక్స్ గ్రూపులో ఉన్న దేశాల సంఖ్య పదికి చేరింది.

# గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేయండి

## ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు
## కర్ణిసేన బహిరంగ ప్రకటన....సోషల్ మీడియాలో వైరల్

న్యూఢిల్లీ : గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు ఇస్తామంటూ కర్ణిసేన బహిరంగంగా ప్రకటించింది. క్షత్రియ కర్ణిసేన జాతీయ అధ్యక్షులు రాజ్ షేకావత్ ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం రాజ్ షెకావత్‌కు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లారెన్స్ బిష్ణోయ్‌ని ఎన్‌కౌంటర్ చేసిన పోలీసుకు కోటి 11లక్షల 11వేల 11వందల 11 రూపాయిల రివార్డ్ ఇస్తామని తెలిపారు. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి హత్యకు సూత్రధారుడు, పాత్రధారుడు లారెన్స్ బిష్ణోయ్ అంటూ రాజ్ షేకావత్ వీడియోలో పేర్కొన్నారు. అదే సమయంలో దేశ ప్రజలకు భయం లేని భారతదేశం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు భయం లేకుండా జీవించాలంటే లారెన్స్ బిష్ణోయ్ వంటి వ్యక్తులు ఉండకూడదని తెలిపారు. ప్రజలను భయపెట్టే వ్యక్తులతో దేశానికి ఎప్పుడూ ప్రమాదమేనన్నారు. బిష్ణోయ్ గ్యాంగ్ అరాచకాలు వెలుగులోకి రావడంతో ప్రస్తుతం కర్ణిసేన లారెన్స్ బిష్ణోయ్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతు న్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపుతోంది. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి గత ఏడాది డిసెంబర్5న జైపూర్‌లో హత్యకు గురయ్యారు. ఆయన హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన గోల్డీ బ్రార్ బాధ్యత వహించాడు. ఈమేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గోగమేడిని రెండు మూడు సార్లు హెచ్చరించినా వినలేదని.. దీంతో కాల్చి చంపినట్లు గోల్డీ బ్రార్ సోషల్ మీడియాలో వెల్లడించాడు. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే పోలీసులకు కోటి రూపాయిల రివార్డు అందిస్తామంటూ కర్ణి సేనకు చెందిన రాజ్ షెకావత్ మాట్లాడారు. పలు కేసుల్లో దోషిగా ఉన్న లారెన్స్ బిష్ణోయ్ ప్రస్తుతం గుజరాత్‌లోని సబర్మతి జైలులో ఉన్నాడు. జైలు నుంచి పలు హత్యలకు బిష్ణోయ్ ఎ÷–లాన్ చేసినట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఈ ఏడాది అక్టోబర్ 12న ఎన్సీపీ నాయకుడు బాబా సిద్ధిఖీని హత్య చేశారు. హీరో సల్మాన్ ఖాన్‌ను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ చాలాసార్లు బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఎన్నో హత్యలకు కారకుడైన లారెన్స్ బిష్ణోయ్ ఎన్‌కౌంటర్ విషయాన్ని కర్ణిసేన తెరపైకి తీసుకువచ్చింది.లారెన్స్ బిష్ణోయ్ 1993లో పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా ధత్తరన్‌వాలిలో పుట్టాడు. ఇతడి తండ్రి హరియాణా పోలీస్ కానిస్టేబుల్. కృష్ణ జింకలను అమితంగా ఆరాధించే బిష్ణోయ్ వర్గానికి చెందిన లారెన్స్ చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో చదివే సమయంలో విద్యార్థి నాయకుడు. ఇదే కక్రమంలో గోల్డీ బ్రార్ పరిచయమై నేర సామ్రాజ్యంలోకి అడుగుపెట్టాడు. కాలేజీ గ్యాంగ్ వార్‌లో తన స్నేహితురాలిని సజీవ దహనం చేయడం.. లారెన్స్‌లో తీవ్ర కసిని పెంచింది. రాజస్థాన్‌లో కృష్ణ జింకలను చంపిన కేసులో నిందితుడైన సల్మాన్‌ఖాన్‌ను హత్య చేసేందుకు ప్రణాళిక వేయడం ద్వారా లారెన్స్ వార్తల్లోకెక్కాడు. ఇతడి గ్యాంగ్ కార్యకలాపాలు పంజాబ్, ఢిల్లీ, హరియాణా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లకు విస్తరించాయి.

# ఎపిని అంధకారంలోకి నెట్టేశారు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

కడప : ఏపీని మాజీ సీఎం జగన్ అంధకారంలో నెట్టివేశారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలో వీధిలైట్లు వెలగడం లేదని చెప్పారు.. ఈ విషయంపై పులివెందుల మున్సిపాలిటీ, విద్యుత్ అధికారులతో చర్చించారు. జగన్ ప్రభుత్వంలో రూ.27 కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకు పోవడం వల్లే నేడు పులివెందుల అంధకారంలో ఉందని చెప్పారు. పులివెందులను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని చెప్పిన జగన్ రెడ్డి అధ్వానంగా తయారుచేశారని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విమర్శించారు. అభివృద్ధి పేరుతో కోట్లు ఖర్చు చేశారని ధ్వజమెత్తారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని అంధకారంలోకి నెట్టేశారని అన్నారు. నేడు రూ.27 కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. లైట్లు వెలగకపోవడం వల్ల కూటమి ప్రభుత్వం లైట్లు ఆపివేసిందని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. వారం రోజుల లోపుల లైట్లు వెలిగించాలనివిద్యుత్ అధికారులను ఆదేశించారు. లేనిపక్షంలో కూటమి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వద్ద ఆందోళన చేపడతామని రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

- సన్న, దొడ్డు రకాల ధాన్యానికి వేరు వేరు కౌంటర్, కాంటాలు ఏర్పాటు - ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలో రైతులకు చెల్లింపులు
- ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, అక్టోబర్-22: (ది క్రైమ్ న్యూస్):** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించిన ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు పై అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తొ కలసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణతో 300కు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు.ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గోనె సంచులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలన్నారు.బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని , టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తాళ్ళు, తరుగు అంశంలో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాల న్నారు.ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో సాగు చేసిన ధాన్యం వివరాలు వ్యవసాయ శాఖ నుంచి తీసుకొని దానికి తగిన విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి.సీ.ఓ. శ్రీమాల , డి.ఆర్.డి.ఓ.రవీందర్, డి.ఎం.శ్రీకాంత్, డి.ఎం.ఓ.ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు

- 28 సూపర్ వైజర్లకు, 28 యాక్టివ్ టీచర్లకు ముందస్తుగా శిక్షణ అందించాలి
- 3 నుంచి 6 సంవత్సరాల వయసు గల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య
- పూర్వ ప్రాథమిక విద్య పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**పెద్దపల్లి, అక్టోబర్-22: ( ది క్రైమ్ న్యూస్ )** మన జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో అందించే పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఖరీఫ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పూర్వ ప్రాథమిక విద్య పై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ప్రతినిధులు, రాష్ట్రస్థాయి బృంద సభ్యులు, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడీ కేంద్రాలలో బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లాడు తూ, జూన్ మాసం నుంచి అక్టోబర్ వరకు సంగారెడ్డి జిల్లాలో అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారంతో అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని,

ప్రస్తుతం అదే స్థాయిలో మన జిల్లాలో అమలు చేసేందుకు అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారం అందించడానికి ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో 3 నుంచి 6 వయసు గల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య సిలబస్ బోధించేందుకు వీలుగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన బోధన పద్ధతులు, తదితర అంశాల పై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ఆధ్వర్యంలో 28 సూపర్ వైజర్లకు, 28 యాక్టివ్ టీచర్లకు వచ్చే నెల ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ వినియోగించుకొని సూపర్వైజర్లు, యాక్టివ్ టీచర్లు ప్రతినెల నిర్వహించే సమావేశాలలో బోధన పద్ధతులు, పూర్వ ప్రాథమిక విద్య అమలుకు చర్యల పై ఇతర అంగన్ వాడి టీచర్లకు అవగాహన కల్పిస్తారని అన్నారు. మన అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచుతూ వారికి మంచి పూర్వ ప్రాథమిక విద్య అందే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు రాహుల్, అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది

## ప్రజలందరూ సహకరించాలి - పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి, అక్టోబర్ 22 (ది క్రైమ్ న్యూస్) :** ఓదెల మండలం కేంద్రంలో మడక నుండి ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయం వెళ్లే ప్రధానమైన రహదారి వెడల్పు కోసం గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం రోడ్డు వెడల్పుతో పాటు డ్రైనేజీ నిర్మాణం కోసం ముందుకు పోవడం జరుగుతుందని రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లకు మరియు సంబంధిత శాఖ అధికారులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో, గ్రామస్తులతో కలిసిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓదెల గ్రామస్తుల సహకారంతోని ఆలోచన విధానంతో రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరగలానే ఆకాంక్షతోని గ్రామంలో పెద్దలందరు కూడా ముందుకు రావడం చాలా సంతోషం నియోజకవర్గ శాసనసభ్యుడిగా స్వాగతిస్తున్న రోడ్డు వైడానింగ్ చేసి బి.టి.రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం గ్రామస్తులు కోరిక మేరకు 36 ఫిట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అలాగే 3 నుండి 4 రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని అలాగే గ్రామ ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీవో, కార్యదర్శి మరియు



కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఓదెల మాజీ సర్పంచ్ మహేందర్ చీకట్ల మొండయ్య మరియు ప్రభుత్వ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతిష్టాత్మకమైన అవార్డులు అందుకున్న సింగరేణి




**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి లోని 2 ఓపెన్ కాస్ట్ గనులకు ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు లభించాయి. అత్యుత్తమ గనులను ప్రతి ఏడాది కేంద్ర బొగ్గు శాఖ ఎంపిక చేస్తోంది, రక్షణను పెంపొందించడానికి, రక్షణలో పోటీతత్వాన్ని పెంపొందించుకోవడం కోరకు ఈ పోటీలను కేంద్ర బొగ్గు శాఖ నిర్వహిస్తోంది. ప్రమాదరహిత గనుల్లో తిరిగి మేలైన వాటికి ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. దేశ వ్యాపి తంగా ఎంపిక చేసిన కొన్ని ఫైవ్ స్టార్ రేటింగ్ గనుల్లో సింగరేణి సంస్థ కూడా నిలవడం సింగరేణికి రక్షణపై గల నిబద్ధతకు నిదర్శనం. గత ఏడాది నిర్వహించిన పోటీల్లో సింగరేణి సంస్థ రెండు భూగర్భ గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించగా, ఈ ఏడాది రెండు ఓపెన్ కాస్ట్ గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం గమనార్హం. గని అధికారులు రక్షణపై తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు, రక్షణపై వచ్చిన సూచనల అమలుతో పాటు, కార్మికులను చైతన్య పరుస్తున్న నేపథ్యంలో ఈ గనుల్లో ప్రమాదాల సంఖ్య దాదాపుగా తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో రామగుండం మూడవ డివిజన్ ఓ సీపి.1, ఎక్స్టెన్షన్ -2, ఇల్లందు డివిజన్ లోని జవహర్ ఖని ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించాయి. ఈ మేరకు సోమవారం రాత్రి న్యూఢిల్లీ నగరంలోని స్కోప్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో అవార్డులను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ (పీపీ ) వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, ఓ సీపి.1 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్. రాధా కృష్ణ, రెసిడెంట్ మేనేజర్ నీరజు కుమార్ ఓజా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్తా, అడిషనల్ సెక్రటరీలు శ్రీమతి విస్మిత తేజ్, శ్రీమతి రూపిందర్ బ్రార్, శ్రీమతి సంతోష్ పాల్గొన్నారు.

# ఉద్యోగులకు సింగరేణి సిఎండి అభినందనలు




**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణికి చెందిన రెండు ఓపెన్ కాస్ట్ గనులకు 5 స్టార్ రేటింగ్ అవార్డులు రావడం పట్ల సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ హర్షం ప్రకటించారు. ఈ మేరకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన రామగుండం మూడవ డివిజన్ ఓసిపి.1 ప్రాజెక్టు, ఇల్లందు డివిజన్ జవహర్ ఖని ల అన్ని తరగతుల ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే తరహాలో అన్ని ఓపెన్ కాస్టు గనులు, భూగర్భ గనులు రక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ.. ప్రమాద రహితంగా విధులు నిర్వహిస్తూ.. దేశవ్యాప్తంగా అత్యుత్తమ గనులుగా నిలవాలని, వచ్చే ఏడాది మరిన్ని ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను సింగరేణి సంస్థ అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులు



**ముత్తారం.అక్టోబర్.22.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామ ఎస్సీ కాలనీలో ప్రమాదకరంగా రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని ఇటీవలే గ్రామ పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఆ గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు.వెంటనే స్పందించిన కలెక్టర్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వారి ఆదేశాల మేరకు మంగళవారం రోజున ప్రమాదకరంగా రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలను తీసివేసి 8 నూతన స్తంభాలను ఏర్పాటు చేశారు.తమ సమస్యకు వెంటనే స్పందించి నూతన స్తంభాలు ఏర్పాటు చేయించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,ఎంపీడీవో సురేష్,విద్యుత్ ఏఈ,జిపి సెక్రటరీకి ఆ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# నవంబర్ 4 నుంచి టాస్క్ సెంటర్‌లో మొదటి బ్యాచ్ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

2022, 2023,2024 బ్యాచ్ డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు పేరు నమోదు చేసుకోవాలి
అక్టోబర్ 30 లోపు ఆసక్తిగల అభ్యర్థులు శిక్షణ కోసం తమ పేరు నమోదు చేసుకోవాలి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)** జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు నవంబర్ 4 తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల యువతీ యువకులు తమ పేర్లను అక్టోబర్ 30 లోపు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు %ఒ% అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అని, టాస్క్ పెద్దపల్లి రీజినల్ సెంటర్‌లో నవంబర్ 4 నుండి మొదటి బ్యాచ్ 2022,2023,2024 సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకోవాలని అన్నారు.టాస్క్ ద్వారా కనీసం 10 రోజుల సాఫ్ట్ స్కిల్స్,ఇంటర్వ్యూ స్కిల్స్, ఐటీ స్కిల్స్ పై శిక్షణ అందించడం జరుగుతుందని, ఈశిక్షణలో మీ పేరు నమోదు చేసుకోవాలంటే టాస్క్ కార్యాలయాన్ని (పాత %వీూణూ% భవనం) సందర్శించి ఇంచార్జి నిశాంత్ ను కలిసి వివరాలు తెలపాలని, అక్టోబర్ 30 లోపు పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల నైపుణ్యానికి తగ్గట్టుగా వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది , ఇట్టి శిక్షణలో ఇంగ్లీషు, ఇతర టెక్నికల్ స్కిల్స్ పెంచేందుకు దోహదపడుతాయని , శిక్షణ తరువాత ప్లేస్ మెంట్ డ్రైవ్ చేయడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 9533308928 నందు సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# సంపాదకీయం

## మద్యం ఆదాయ మత్తులో ప్రభుత్వాలు !

ఉమ్మడి ఎపిలోని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యాన్ని ఆదాయంగా చూస్తున్నా యే తప్ప..మరోటి కాదు. మద్య నిషేధంతో ప్రజలకు మేలు చేసే ఆలోచనలు తేకుండా పోతున్నాయి. తమ ఎన్నికల హామీల అమలు, రాష్ట్రాన్ని నడిపేందుకు మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారింది. ఈక్రమంలో మద్య నిషేధం కావచ్చు..పరిమిత మద్యం విధానం కావచ్చు..అమలు కావడం లేదు. మద్యంతో సంసారాలు గుల్ల అవుతున్నాయి. ప్రజలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. ఇవేవీ ప్రభుత్వం ఆలోచించ డం లేదు. ముఖ్యంగా యువత గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి బానిసలు అవుతున్నారు. దీనినుంచి బయటపడే ఆలోచన చేయడం లేదు. నిజానికి మద్యాన్ని నియంత్రించాలి.అందరికీ అందుబాటు లో ఉంచకుండా చూడాలి. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగు తాయని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాండ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరించాలి. ఆదాయాన్ని పెంచుకోవటానికో, మద్యం ప్రియులను సంతృప్తిపరచటానికో, అనుయా యుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమవుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుంబాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కానీ అలా జరగడం లేదు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టే క్రమంలో మద్యం నియంత్రణపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. దీనిని ఆదాయంగా చూడకుండా ప్రజల జీవితాలను గుల్ల చేసేదిగా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లు పాలించిన జగన్ మద్యాన్ని సొంత ఆదాయవనరుగా చేసుకుని చీప్ లిక్కర్ అమ్మకాలతో వేలకోట్లు దండుకున్నారని విపక్ష టిడిపి, బిజెపిలు ఆరోపించాయి. మద్యం కొత్త బ్రాండ్లు వచ్చాయి. ఆదాయం దండిగా పెరిగింది. కానీ అభివృద్ధి మాత్రం జరగలేదు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడా మద్యనిషేధమో లేదా పాక్షిక నిషేధమో ఎజెండాగ లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళన కరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనిపించడం లేదు. నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. అధికార పార్టీకి చెందిన వారే పోటీపడి మద్యం దుకాణాలు దక్కించుకున్నారు. దీనిని సిఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి, పోటాపోటీగా అమ్మకాలను సాగించటానికి అవకాశం ఇచ్చినట్టవుతుంది. ఇలా వీధివీధినా మద్యం సులభంగా లభ్యం కావడం అనేది ఏ రకమైన అభివృద్ధి అన్నది ప్రబుత్వ పెద్దలు చెప్పాలి. ఇది ఓరకంగా ప్రజలను ఈ ఊబిలోకి లాగడమే తప్ప మరోటి కాదు. రెక్కాడితే కానీ డొక్కాడని వారు సంపాదించిన రోజువారీ కూలీని మద్యానికి తగలేస్తున్నారు. మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని, కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందే తప్ప ఆరోగ్యకర సమాజానికి బాటలు వేయడం లేదు. ఎన్నికల సమయంలో మద్య నిషేధమూ, నియంత్రణ ప్రచారాస్త్రాలు అయితే, 2024 ఎన్నికల వేళ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం దొరకటం లేదన్న మద్యం ప్రియుల ఫిర్యాదు ఒక ప్రచారాంశంగా మారింది. నాణ్యమైన మద్యం, బ్రాండెడ్ మద్యం, తక్కువ ధరకు మద్యం అన్న హామీలను స్వయంగా చంద్రబాబే వినిపించారు. అధికారంలోకి వచ్చాక మద్యం మీద కూడా శ్వేతపత్రం ప్రకటించి, జగన్ ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. జగన్ మద్య నిషేధం తీసుకొస్తామని చెప్పి మోసగించారని, నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారంటూ ఘాటుగానే విమర్శించారు. ఈ క్రమంలో ఇప్పుడు మద్యం అమ్మకాలు పెంచాలి...ఆదాయం సమకూర్చుకోవాలన్న ధోరణిలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మద్యం ధరలు కొంత మేర తగ్గించటం, అమ్మకాల సమయాన్ని రాత్రి 9 నుంచి 10 గంటలకు పొడిగించటం, దాదాపు 4 వేల ప్రయివేటు మద్యం షాపులను ఏర్పాటు చేయటం తాము కనుగొన్న పరిష్కారాలుగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి దేశంలోనే అత్యధికంగా తాగుతున్న పురుషులున్న తెలంగాణా రెండోస్థానంలో ఉండడం సిగ్గుచేటు. ఇప్పుడు ఎపిలో కూడా మద్యం ప్రియులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరే ఛాన్స్ ఉంది. బ్రాండ్ మద్యాన్ని అంతటా అందుబాట్లోకి తేవటమే ఈ కొత్త పాలసీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. మొత్తానికి మద్యం విధానం అన్నది ప్రభుత్వాల మనుగడకు అవసరం. ప్రధాన ఆదాయ వనరుగా మద్య ఆదాయం బలపడింది. అందుకే ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కుటుంబాల స్థితిగతులను పట్టించు కోవడంలేదు. మద్యం దుకాణాలు పరిమిత సంఖ్యలో ఉండడం, వాటిని ప్రభుత్వమే నిర్వహించటం, పరిమిత వేళల్లో పనిచేయడం, డ్రై డే పాటించటం వంటివి మద్యపానంపై నియంత్రణకు దోహదపడతాయి. గుజరాత్ తరవాత బీహార్‌లో ఇప్పుడు మద్య నిషేధం అమలవుతోంది. గతంలో ఉమ్మడి ఎపి రాష్ట్రంలోనూ మద్య నిషేధం అమలయ్యింది. మహిళలు పెద్దఎత్తున ఉద్యమించి మద్యనిషేధాన్ని అమలు చేయించు కున్నారు. కానీ కొన్ని కేసులు చూపి చంద్రబాబు నాయుడు దాని దుంపతెంచాడు. ఇప్పుడేమో తక్కువ ధరకే మద్యం విక్రయాలు జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. గత ఐదేళ్లుగా అందుబాటులో లేని డిజిటల్ పేమెంట్స్ సైతం చేయవచ్చు. దాంతో నగదు చెల్లింపు సమస్యకు చెక్ పెట్టింది కూటమి ప్రభుత్వం. నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని మద్యం షాపు నిర్వాహకులను హెచ్చరించారు. మద్యం షాపులు గెలుచుకున్న వారు వచ్చే రెండేళ్లు నిర్వహణకు అనుమతి ఉంటుంది.

# ఇసుకలో దళారీ రాజ్యం



**నిర్మాణాలపై ఇసుక ధరల ప్రభావం**

**అడిగినంత ఇవ్వనిదే కదలని లారీలు**

**రీచ్ నుంచి నగరానికి చేరే వరకు తడిసి మోపెడు**

కరీంనగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా... తెలంగాణలో ఇసుక విధానంలో మార్పు రాలేదు. దోచుకున్నవాడికి దోచుకున్నంత అన్న చందంగా ఇసుకను ఎత్తి పోస్తున్నారు. రీచ్ మొదలు ఎత్తి అమ్మినే వరకు వివిధ స్టేజీల్లో దళారులు దందాలు సాగిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో కొనుగోలు దారుపై భారం పెరుగుతోంది. నిర్మాణ రంగంపైనా ప్రభావం పడుతోంది. మరోవైపు ఇసుకరీచ్‌ల వద్ద కాంట్రాక్టర్‌లు లారీల నుంచి అధికంగా వసూలు చేస్తున్నారు. అక్కడ పనిచేసే పిఓలు సైతం ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో లారీకి ఇసుకను ఎత్తడానికి అదనంగా రూ.6 వేలు లారీల యజమానులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల ఇసుకను అధిక ధరకు అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక, సిమెంట్ ధరలతో నిర్మాణ ధరల్లో కూడా భారీ పెరుగుదల కనిపిస్తోంది. దీంతో రియల్ ఎస్టేట్ రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇసుకలో తలా ఓ చేయి వేసి దోచుకోవడంతో కొనుగోలు ధర రెట్టింపు అవుతోంది. ఇప్పటికే ఈ విషయమై టిజిఎండిసి అధికారులకు ఫిర్యాదు చేశామని వారు పేర్కొంటున్నారు. అయితే అక్రమాలపై ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇసుక రీచ్‌ల వద్ద జరిగే దోపిడీతో తాము ఇబ్బందులు పడుతున్నామని లారీల యజమానులు వాపోతున్నారు. భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలలో ఈ దందా అధికంగా జరుగుతుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక కోసం లారీల యజమానులు ఇసుక డిడిలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తారు. 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ. 14,400లు, 32 టన్నుల ఇసుకకు రూ.13,100లు, 26 టన్నుల ఇసుకకు రూ.11,500లను లారీల యజమానులు చెల్లిస్తారు. అయితే ఇసుక డిడిలను కొనుగోలు చేసినప్పుడు ఏ రీచ్‌కు వెళ్లాలన్నది టిజిఎండిసి ఆ డిడిల్లో సూచిస్తుంది. ఆ డిడిలను తీసుకొని ఇసుక రీచ్‌ల వద్దకు లారీల యజమానులు వెళ్లినప్పుడు అక్కడ అదనంగా రూ.6 నుంచి రూ. 10 వేలు చెల్లిస్తేనే లారీల్లోకి ఇసుకను ఎత్తడం విశేషం. ఇలా అదనంగా డబ్బులను వసూళ్లు చేయడంతో ఒక్కో లారీ ఇసుకకు రీచ్‌ల నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడానికి డీజిల్‌తో కలిపి రూ.25 నుంచి రూ.30 వేలు ఖర్చు అవుతుందని దీనివల్ల ఎక్కువ ధరకు ఇసుకను అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇదంతా నిర్మాణ ఖర్చు పెరగడానికి కారణం అవుతోంది. దీంతోపాటు భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలతో పాటు మరికొన్ని రీచ్‌ల్లో కాంట్రాక్టర్‌లు, పిఓలు ఎక్స్‌ట్రా బకెట్ పేరుతో ఒక్కో బకెట్‌కు రూ.2 వేలు తీసుకుంటున్నారని, ఇది వద్దంటే ఇసుకను లారీల్లో వేయడానికి వారు ముందుకు రావడం లేదని లారీల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాములుగా 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ.14,400లు చెల్లించి రీచ్‌ల వద్దకు వచ్చినప్పుడు లారీల్లోకి ఇసుకను ఎత్తడానికి సపరేట్‌గా రూ. 4వేలు, పట్టాదారుడికి రూ.1,000లు, జేసిబితో ఇసుకను ఎత్తినందుకు రూ.500లు, సీరియల్ నెంబర్ రాసినందుకు రూ.100, కాంటకు రూ.100, వే బిల్లుకు రూ.100ను లారీల యజమానులు చెల్లిస్తున్నారు. వీటితో పాటు అదనంగా ప్రతి లారీలో రెండు నుంచి మూడు బకెట్‌ల ఇసుకను ఒక్కో బకెట్ ఇసుకకు రూ. 2 వేలు మూడు బకెట్‌లను రూ.6 వేలను కచ్చితంగా చెల్లిస్తేనే లారీలను ఆ రీచ్‌ల నుంచి కాంట్రాక్టర్ బయటకు పంపిస్తున్నారు. యితే కాంట్రాక్టర్‌లు, పిఓలు అదనపు బకెట్‌ల పేరుతో తమను వేధిస్తున్నారని దీనివల్ల ఆర్‌టిఓలు, పోలీసులు అధికలోడ్‌తో వెళ్లే తమ లారీలను సీజ్ చేస్తున్నారని లారీల యజమానులు వాపోతున్నారు. దీంతోపాటు ప్రతిరీచ్‌ల వద్ద పనిచేసే పిఓలు ప్రతిరోజులు లక్ష రూపాయల వరకు సంపాదిస్తున్నారని వారి చెప్పింది వినకుంటే స్థానికంగా తమ లారీలను తిరగనివ్వడం లేదని లారీల యజమానులు వాపోతున్నారు. ఇప్పటికే పలు రీచ్‌ల వద్ద ఉన్న పిఓలపై టిజిఎండిసి ఫిర్యాదులు అందుతున్న చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దళారీ వ్యవస్థను అరికట్టాలని కోరతున్నారు.

## డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్

**నాటు ఐటి..నేడు డ్రోన్‌తో భవిష్యత్ కార్యక్రమాలు**

**అమరావతి డ్రోన్ సమ్మిట్'లో సీఎం చంద్రబాబు**

అమరావతి : డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు నిజమైన సంపద డేటా. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకం. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించామని చెప్పారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన 'అమరావతి డ్రోన్ సమ్మిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమిలో భారతీయులు చాలా సమర్థులని సీఎం కొనియాడారు. కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోన్లు వాడుతున్నాయి. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తాం. శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగిస్తాం. పోలీసుశాఖలో విస్తృతంగా ఉపయోగించేందుకు కృషి చేస్తాం. డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతాంఅని చంద్రబాబు తెలిపారు. 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశానని.. ఆరోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్లి 15 రోజులపాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. నివాస అనుకూల నగరాల్లో దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్ అని చెప్పారు. విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారని చెప్పారు. వ్యవసాయం, మౌలిక వసతుల రంగంలో వాటిది కీలకపాత్ర. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చు. భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకోవచ్చని అన్నారు. ఎవ్వరయినా ఏపీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారని, దాంతో తాము ఓపెన్ స్కై పాలసీ తీసుకువచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని అక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామన్నారు. ఆ తరువాత ఒకదాని తరువాత మరోటి ముందుకు తీసుకువెళ్లామని, శంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పుడు చెపుతన్నా.. హైదారాబాద్ ఇండియాలో చాలా బెస్ట్ సీటీ అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇండియా బ్రాండ్ ను ప్రమోట్ చేశారని, డిజిటల్ కరెన్సి విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అత్యధికంగా డిజిటల్ కరెన్సి వాడుతున్న దేశం ఇండియా అని తెలిపారు. భవిష్యత్తులో డేటా ఆస్తిగా మారుతుందని, మీ దగ్గర డేటా ఉంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడి అద్భుతాలు చెయ్యొచ్చునని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రోన్ లకు ప్రోగ్రాం ఇచ్చి ఇన్మర్మెషన్ తెప్పించుకోవచ్చునని, వరదల సమమంలో ఆహారాన్ని ఫుడ్ సప్లైకి వాడామని చెప్పారు. లక్షా 50 వేల మందికి డ్రోన్ ద్వారా ఆహారం అందించామన్నారు. సిటీలో ఎంత చెత్త పేరుకుపోయిందో డ్రోన్ లు పంపి తెలుసకున్నామన్నారు. దీంతో ఆ చెత్తను వెంటనే ఎత్తేశామని, రేపు ఇదే డ్రోన్ ఓ గేమ్ చేంజర్ అవుతందని ఆయన పేర్కొన్నారు. దీన్ని వ్యావసాయం, మూళిక సధుపాయాలు విషయంలో వాడడం ద్వారా అద్భుతాలు సాధించొచ్చునని అన్నారు. వాటిని ట్రాఫిక్ వైలేషన్, డ్రంకన్ వైలేషన్‌లు జరగకుండా చూస్తున్నామని, భవిష్యత్తులో తప్పుచేసి వారిని పట్టుకోవడానికి డ్రోన్‌లు వాడుతామని చెప్పారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోందో మీకు చెప్పదల్చుకున్నానని.. డ్రోన్ తయారీ దారులకు ఈ సదస్సు ద్వారా ఓ అవకాశం వస్తుందన్నారు. ఇప్పుడు కొన్ని దేశాలు డ్రోన్ లను యుద్దాలకోసం వాడుతున్నారని.. తాను మాత్రం డ్రోన్ ద్వారా డెవలెప్‌మెంట్ చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డ్రోన్ సాంకేతికత, పరిశోధన, ఉత్పత్తి, శిక్షణ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం రెండురోజుల పాటు డ్రోన్ సమ్మిట్ నిర్వహించ నుంది. సమ్మిట్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా 5,500 డ్రోన్లతో ప్రత్యేక షో నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. సదస్సులో ప్రభుత్వం ముసాయిదా డ్రోన్ పాలసీని వెల్లడించటంతో పాటు అవగాహనా ఒప్పందాలు చేసుకోనుంది.ఈ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు విజయవాడ కృష్ణానది ఒడ్డున బెర్మ్ పార్కు వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 5 వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షోతో పాటు లేజర్ షో తదితర కార్యక్రమాలు ఉంటాయి. ఈ సదస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వక్తలు, ప్రతినిధులు పాల్గొంటారు.


## సౌమ్యనాథ ఆలయం బహు ప్రాచుర్యం

**ఇక్కడి ఆలయం చేపపై అనేక కథనాలు**
**కలియుగాంతానికి ఇదే ముఖ్యమని ప్రచారం**

రాజంపేట : యుగాంతం గురించి బ్రహ్మంగారు కాలజ్ఞానంలో తెలుపుతుంది. మరి కొన్ని పురాణాలూ యుగాంతం గురించి చెబుతూనే వచ్చాయి. ఐతే యుగంతాం గురించి సౌమ్యనాథ స్వామి ఆలయంలోని చేప కూడా చెబుతుంది. స్వామివారి ఆలయంలో అంతర్ భాగంలో పైన ఒక రాతిపై చేప ఆకారాన్ని శిల్పంగా చెక్కారు. అక్కడ మత్స్య ఆకారాన్ని చెక్కడానికి పెద్ద చరిత్ర ఉంది. అక్కడి వేద పండితులు చెప్పే విషయాల ప్రకారం భవిష్యత్తులో భారీ వరదలతో ఈ ఆలయంలో లోపలికి నీరు చేరుకుంటుందని, ఆ నీరు ఈ చేపని తాకిన వెంటనే ఆ చేపకి ప్రాణం వచ్చి నీటిలో ఈదుతుందని పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు అంటున్నారు. అప్పుడు ఈ కలియుగం అంతం అవుతుందని స్థల పురాణం చెప్తోందని అంటున్నారు. ఇంతకీ చేపకు జీవం వస్తుందా కలియుగం అంతం అవుతుందా అనేది శాస్త్రీయం. ఇది ఏమైనా కలియుగ అంతంపై అనేక పురాణాలు ఉన్నాయి అందులో ఇది ఒకటి. ఇదంతా అటుంచితే అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలో సౌమ్యనాథస్వామి దేవాలయానికి బాగా ప్రాశస్త్యం ఉంది. 11వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన దేవాలయం 10 ఎకరాల విస్తీర్ణం కలిగి 108 స్తంభాలతో నిర్మించబడింది. ఈ దేవాలయంలో 108 ప్రదక్షిణలు చేసి స్వామి వారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం. సౌమ్యనాథ స్వామి ఆలయానికి విశేష చరిత్ర ఉంది. ఈ ఆలయం స్థానిక ఇతిహాసాలు మరియు ఈ ప్రాంతంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆలయ వాస్తుకళకు ఆదరణ పొందిన చోళ రాజవంశ పాలనలో ఈ ఆలయం నిర్మించబడిందని నమ్ముతారు.

## దత్తుడిమాటే.. మాబాట..

సనాతన ఆధ్యాత్మిక ప్రవాహంలో అవధూత సంప్రదాయం నిరంతర స్రవంతి. ఆ సజీవ జలధారకు పరమశివుడు జన్మస్థలమైతే.. త్రిమూర్తి అంశతో జన్మించిన దత్తాత్రేయుడు సంగమ క్షేత్రం. దత్త సంప్రదాయాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్న సిద్ధ పురుషులు అవధూత దత్తపీఠం వ్యవస్థాపకులు గణపతి సచ్చిదానంద స్వామివారు. సమాజం మారాలి. తన ఇల్లూ, ఒళ్లూ దగ్గరికి వచ్చేసరికి అందరూ అప్రమత్తతగా ఉంటారు. జాగ్రత్తగా చూసుకొంటూ ఉంటున్నారు కదా! అలాగే సంఘమనే ఇల్లు మనది అని ప్రతిఒక్కరూ అనుకోవాలి. అప్పుడే రోగాలు రావు. సమస్యలు రావు. దుర్మార్గులు దాడి చెయ్యటానికి అవకాశం ఉండదు. క్రమక్రమంగా 'నాది' అనేది విడిచి 'మనది' అనేది పెంచుకోవాలి. ఆయన పలుకు మధురం. ఆయన గానం అమృతం. కఠోపనిషత్తును కూడా సులభంగా అర్థమయ్యేలా అనుగ్రహిస్తారు. కఠిన పరిస్థితుల్లో ఉన్న భక్తులకు ఔదుంబర వృక్షమై నీడనిస్తారు. అవధూత సంప్రదాయానికి ఆలవాలం స్వామి హృదయం. అంతుబట్టని దత్త తత్త్వానికి భాష్యం వారి వదనం. దత్త మార్గాన్ని ఉపదేశిస్తూ%ॐ% సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ.. ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తూ.. స్వామి సేవతోపాటు సమాజ అభ్యున్నతికీ దశాబ్దాలుగా తన తపస్సును ధారపోస్తున్నారు. అవధూత దత్తపీఠం ద్వారా భారతావనిలో మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా దేశదేశాల్లో భారతీయ ఆధ్యాత్మిక గరిమను చాటిచెబుతున్న మహనీ యులు స్వామివారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌కు విచ్చేసిన గణపతి సచ్చిదానంద స్వామితో 'చింతన' ప్రత్యేక సంభాషణ. నమస్కారం స్వామీజీ! సనాతన ధర్మం పరిరక్షణకు అవధూత దత్తపీఠం దశాబ్దాలుగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహి స్తున్నది! ప్రస్తుతం పీఠం ఆధ్వర్యంలో కొనసా గిస్తున్న ధార్మిక ప్రచార విశేషాలను మాతో పంచుకోగలరు! సనాతన ధర్మం పరిరక్షణకు అవధూత దత్తపీఠం అహరహం కృషి చేస్తూ వస్తున్నది. ఆ సమయానికి, ఆ సందర్భానికి తగినట్లుగా, దత్తుడు నడిపించినట్లుగా మేము నడుస్తూ ఉంటాం.



ఆధ్యాత్మికం

# ఎస్సై నిర్లక్ష్యం వల్లే గంగారెడ్డి హత్య - ఎమ్మెల్సీ

## గంగారెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం : ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల (దిక్రైమ్ న్యూస్ ప్రతినిధి)** మంగళవారం హత్యకు గురైన కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ మారు గంగారెడ్డి కుటుంబానికి కాంగ్రెసు పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. గంగారెడ్డి హత్యకు గురైన విషయాన్ని తెలుసుకున్న లక్ష్మన్ కుమార్ నియోజకవర్గంలో తన పర్యటనను రద్దు చేసుకుని హుటాహుటిన జగిత్యాలకు చేరుకుని జీవన్ రెడ్డితో కలిసి పోస్ట్ మార్టం గదిలో ఉన్న గంగారెడ్డి మృతదేహాన్ని చూసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.మృతుడు గంగారెడ్డి ని క్రిమినల్ చంపుతానని పోస్టులు పెట్టిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల రూరల్ ఎస్సైకి వివరించిన అతనిపై చర్యలు తీసుకోకపోవడంతోనే ఈ దారుణం జరిగిందని ,చాలా బాధాకరమని పేర్కొన్నారు. కాంగ్రెసు కార్యకర్త హత్యకు గురికావడాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన ఆవేదనను అర్థం చేసుకున్నానని విప్ వివరించారు.కాంగ్రెసు కార్యకర్తలు భయపడాల్సిన అవసరంలేదని పార్టీ అండగా నిలుస్తున్నదన్నారు. గంగారెడ్డిని చంపుతానని బహిరంగంగా నిందితుడు పేర్కొన్నప్పటికి రూరల్ ఎస్సై పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే ఇంత దారుణం జరిగిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.నిందితుడిగా అనుమానిస్తున్న వ్యక్తి రెండు రోజుల క్రితం జగిత్యాల రూరల్ ఎస్సైతో మాట్లాడినట్లు మాకు సమాచారం ఉందని ఎస్సై కాల్ డేటా పరిశీలి0చాలని పోలీసులను జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.హత్య వెనుక ఎంత పెద్దవారున్న చర్యలు తీసుకోవాలని ,ఈ విషయమై ఇంటెలిజెన్స్ ఐజి,డిఐజి ల కు పిర్యాదు చేస్తానని ఎమ్మెల్సీ చెప్పారు. టీపీసీసీ అధ్యక్షులు, సీఎం సలహాదారుడి దృష్టికి తీసుకెళ్లానని స్పష్టం చేశారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థుల చదువులు ఎట్లా సిఎం గారు?

## - ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల పై ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు
## - ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదు
## - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి )** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయడానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేది ఎట్లా అని, ఫీజు బకాయిల విడుదల పై అనాడు రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని ఫీజు బకాయిలను 27లోపు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధనం చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది విద్యార్థులు ర్యాలీగా కలెక్టరేట్ కి వెళ్ళగా అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇబ్బందులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూన్నాయని గత మూడు సంవత్సరాల నుండి ఫీజుబకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం విడుదల చేయకుండా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటనీ , గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది అని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షుడు , నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖ కి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడం లో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం సరికాదని వెంటనే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు టోకెన్ ఇచ్చినవి కాకుండా పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చలో సచివాలయం నిర్వహిస్తామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ ఉపాధ్యక్షులు బచ్చల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి మచ్చ నితిన్, ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి మంద రాకేష్, కౌన్సిల్ సభ్యులు వివిధ మండల కార్యదర్శులు అధ్యక్షులు రాజేష్,పొన్నం వేణు, అంకటి ప్రణయ్, నరేష్ ,ఫర్హాన్ అరవింద్, సోహైల్ ఆసిఫ్ గర్ల్స్ నాగలక్ష్మి సౌమ్య శిరీష ఫర్హాన్, విద్యార్థులు పాల్గొన్నారు..

# అవార్డు అందుకోవడం పట్ల ఓసీ.1 కార్మికుల హర్షం

**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణిలో ప్రమాద రహిత బొగ్గు గని గా ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం పట్ల సింగరేణి ప్రాతినిధ్య సంఘం కార్మికులు హర్షం ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం ఐఎన్టియూసి ఆధ్వర్యంలో ప్రాజెక్టు యాజమాన్యం కార్యాలయం వద్దకు వచ్చిన కార్మికులు సంస్థ సీఎండి ఎన్. బలరామ్, ప్రాజెక్టు అధికారి ఎన్. రాధాకృష్ణ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, గునుగంటి వెంకటస్వామి, మాట్లాడుతూ.. దేశంలోని ప్రమాద రహిత బొగ్గు గనులకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా అందజేస్తున్న అత్యుత్తమ గనులకు ఫైవ్ స్టార్ ప్రతిష్టాత్మకమైన అవార్డుకు ఈసారి సింగరేణి రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ.1 ప్రాజెక్టు (ఎక్స్ టెన్షన్ ఫేజ్-2) గని, ఇల్లందు డివిజన్ జవహర్ ఖని ఓసీపీ ప్రాజెక్టు ఎంపికైందన్నారు. ఈ మేరకు సోమవారం రాత్రి న్యూఢిల్లీ నగరంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సతీశ్ చంద్ర దూబే చేతుల మీదుగా సింగరేణి సంస్థ పక్షాన సిఎండి ఎన్. బలరామ్, రామగుండం ఓసిపి.1 ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ అవార్డును అందుకోవడం ప్రాజెక్ట్ కార్మికుల పక్షాన వారు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నాయకులు కొలిపాక సారయ్య, ప్రభాకర్ రెడ్డి, తోకల ప్రవీణ్ రెడ్డి, రాచర్ల వినయ్, ఎండి. ఆరిఫ్, తిరుమలేష్, రంగు, దిలీప్, రఘు, జహీర్, రాజన్న, సతీష్, కనకయ్య, శ్రీనివాస్, కార్మికులు ఉన్నారు.



# ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలి

## ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి..

**ఎండపల్లి, అక్టోబర్ 22(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లాలో ఈ నెల 27న జరిగే ధర్మ యుద్ధ మహా సభ ను విజయవంతం చేయాలని,ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ఉద్యోగ విద్య అవకాశాల్లో అమలు చేయాలని, లేదంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకనపల్లి సతీష్, ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చేన్న కుమారస్వామి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వెల్గటూర్ మండలంలోని కిష్ణరావుపేట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఉమ్మడి వెల్గటూర్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఈనెల 27న జగిత్యాల జిల్లాలో జరిగే ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయడానికి సన్నాక సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో వారు మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జగిత్యాల జిల్లాలో నిర్వహించే ధర్మ యుద్ధ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరవుతారని ఈ సభను విజయవంతం చేయడానికి వెల్గటూర్ ఉమ్మడి మండల వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు మేధావులు నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో మొదటగా అమలు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీని విస్మరించాలని ఇప్పటికే పలు రాష్ట్రాలలో సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా



వర్గీకరణను అమలు చేస్తున్నారని తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, ఎంఎస్పీ వైస్ ప్రెసిడెంట్ కిషన్, దుమాల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకన పల్లి సతీష్, ధర్మపురి నియోజక వర్గ అధ్యక్షులు చిర్ర సతీష్, జిల్లా సీనియర్ నాయకులు గజ్జెల రాజేష్, మంతెన లక్ష్మణ్, బచ్చల స్వామి, బోయిని సతీష్, ఎల్లన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డబ్ల్యూఎస్ నూతన ఎఈగా సిహెచ్ కీర్తన బాధ్యతలు స్వీకరణ



**ముత్తారం.అక్టోబర్.22.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం ఆర్డబ్ల్యూఎస్ నూతన ఎఈ గా సిహెచ్.కీర్తన మంగళవారం రోజున బాధ్యతలు స్వీకరించినట్లు ముత్తారం ఎంపీడీవో సురేష్ తెలిపారు.ఈ మేరకు ఎఈ కి నియామక పత్రాన్ని అందజేశారు.అంతకు ముందు ఇక్కడ విధులు నిర్వహించిన ప్రణవ్ పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలానికి బదిలీ అయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పంట ఉత్పత్తులలో నాణ్యతపై దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్):**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి, నల్లగొండ, మక్తపల్లి, పర్లపల్లి, అల్గునూరు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభి అమ్మకానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని డిజిటల్ కాంటాలో తూకం వేశారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..... రైతులు దిగుబడులు పెంచుకోవడం మంచిదే కానీ పండించిన ఉత్పత్తుల్లో నాణ్యతను పెంచుకోవడం కూడా అంతే ముఖ్యమని, అలాగే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి ముందే ధాన్యంలో తాలు, మట్టి పెళ్లలు లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని నాణ్యతను పట్టించుకోకుంటే నష్టపోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే రైతులకు గుర్తు చేసి నాణ్యత విషయంలో రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సన్న వడ్లలో దొడ్డు వడ్లు కలపడటం మంచి పద్ధతి కాదని, సన్నరకం వరి పండించే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ500 రాయితీ ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ అలువాల కోటి, పోరండ్ల సింగిల్ విండో డైరెక్టర్ గోపు మల్లారెడ్డి,నాయకులు గోగూరి నర్సింహారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, నోముల అనిల్, వీర చంద్రారెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, జి.తిరుపతి, పెంట వినోద్, మార్క నర్సయ్య, కాసర్ల సంపత్, టి.రమేశ్, పార్టీ నాయకులు జి.సంపత్ రెడ్డి, జ్యోతి,కొత్త శ్రీనివాస్, సింగం శ్రీనివాస్, కె.లక్ష్మీనారాయణ రెడ్డి,పోలు రమేశ్, పోలు రాము,ఆసిఫ్ పాషా, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి దళితనాయకుల పాలాభిషేకం



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని చెరువుకట్ట ఉన్న అంబేద్కర్ విగ్రహంవద్ద ఉస్మానియా వైస్ ఛాన్సలర్ గా ఎం కుమార్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం అశోక్ మాట్లాడుతూ.... రాబోవు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులను గుర్తించి సున్నిత స్థానాన్ని కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ చేసిన మంచి పనులకు దళితుల తరఫున సంఘీభావం తెలుపుతూ ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉంటామని తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మానకొండూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనకం అశోక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొంద్ర సురేష్, తిమ్మాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రెడ్డిగాని రాజు, అలువల కోటి, చలిగంటి సంపత్, కొంద్ర రాంబాబు, మాతంగి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండలంలో గల చిన్న ముప్పారం ఉన్నత పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్త చేయడం జరిగింది. ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి ఐదు డిఏలను అదేవిధంగా పిఆర్సి ని, పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు రమేష్,శ్రీనివాస్ నగేష్, తారీక్ ఖాన్ శ్రీనివాస్ రాందాన్,తపన్ మొదలగు వారు పాల్గొన్నారు.

# పిఓ డబ్ల్యు మహిళల నిరసన ప్రదర్శన




**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** కాలనీలో మంగళవారం ఐఎఫ్టియూ పిఓ డబ్ల్యు మహిళలు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఐఎఫ్టియూ జాతీయ కమిటీ పిలుపుమేరకు ఉదయం యూనియన్ బి. అశోక్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తలు కాలనీ వీధుల గుండా నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కలకత్తా నగరంలో జూనియర్ డాక్టర్ అభయపై అత్యాచారం చేసి, హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బాధితురాలు అభయకు న్యాయం జరగాలని డబ్ల్యూ డబ్ల్యూ.డి.జే.డి.ఎఫ్ ఇచ్చిన "పెన్ డౌన్."పిలుపు కు ఐఎఫ్టీయూ సంఘీభావం ప్రకటించిందన్నారు. స్వతంత్ర భారత దేశంలో మహిళలు ఉన్నత విద్యల కోసం నగరాలకు వెళ్లి చదివే పరిస్థితి లేకుండా, కొందరు దుర్మార్గులు భయానిక వాతావరణన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. కలకత్తా లాంటి నగరంలో ఒక ఉన్నత విద్య అభ్యసించే మహిళలకే రక్షణ లేకపోతే, ఇక దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అబయను అంతం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి, మరోమారు ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా, చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.
అశ్లీల సాహిత్యం, బూతు సినిమాలను నిషేధించి యువతను తప్పుడు ఆలోచనల ప్రభావం నుండి పాలకులు కాపాడాలని వారు డిమాండ్ చేశారు. మహిళా ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ ఈ విషయంలో పెట్టిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ ప్రదర్శనలో మహిళలు మేరీ, శారద, లక్ష్మి, రాములు, శ్రీనివాస్, ఎం. లక్ష్మి, భాగ్యలక్ష్మి, రాయమల్లు, రాజశేఖర్, రాజేశ్వరి, రజిత, అనసూర్య, స్వరూప, రాజమణి, సదానందం, ప్రవీణ్, సంజీవ్, వినోద్, సతీష్, లక్ష్మి. పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాల లక్ష్య సాధనకు కృషి చేయాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పల్లె దవఖానా, సమీక్షా సమావేశము డాక్టర్. జి మురళీధర్ డిఎంహెచ్ఓ అధ్యక్షతన జరిగినది. ముందుగా ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ వారోత్సవ అవగాహన కార్యక్రమం లో భాగం గా పోస్టర్ లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా సీజనల్ వ్యాధుల నియంత్రణలో గత మూడు నెలలుగా పాటు ఇంటింటి సర్వే, ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా సీజనల్ వ్యాధులను నియంత్రించగలిగామని అలాగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అందుకోసం అందరూ కలసి కట్టుగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భముగా



డిఎంహెచ్ఓ. డాక్టర్. మురళీధర్ అన్ని కార్యక్రమాలు సమీక్షించారు. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్క వైద్యుడు సిబ్బంది బాధ్యతతో పని చేయాలని, నిబద్ధత, సమయ పాలన పాటించాలని ప్రణాళిక బద్ధం గా పని చేయాలని సూచించారు. మాతా, శిశు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 100శాతం గర్భిణీ లను 12 వారాలలోపే గుర్తించి నమోదు చేయాలని, అనిమియా ను త్వరితగతిన గుర్తించి పూర్తి స్థాయి చికిత్స ను అందచేయాలని, 102 వాహనములను ఉపయోగించుకొవాలని, వైద్య అధికారులు బర్త్ ప్లానింగ్ చేసి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మాత్రమే పంపించాలని, 100శాతం ఆసుపత్రి ప్రసవాలు చేయాలని, సాధారణ ప్రసవాలను పెంచుతూ సి-సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని సూచించారు. పుట్టుక తో వచ్చే రుగ్మతలు గుర్తించి చికిత్స అంద చేయాలని వయస్సు, ఎత్తు కు తగిన బరువు లేని వారిని గుర్తించి చికిత్స ను అంద చేయాలని, ఆర్బిఎస్కే బృందాల ద్వారా స్క్రినింగ్ నిర్వహించి అవసరమైన వారిని పిహెచ్సి వైద్యాధికారులు పరీక్షించాలని అంగన్వాడీ కార్యకర్తలతో సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్సిడి వ్యాధుల స్క్రినింగ్ లో భాగముగా డయబెటిస్, హైపర్ టెన్షన్ రోగులకి ప్రతి నెల ఉచితంగా మందులు అందచేయాలని ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా చూడాలని, పల్లె దవఖానా వైద్యాధికారులు పిహెచ్సి వైద్యాధికారులతో సమన్వయంతో పని చేయాలని, ఓపి తరువాత వైద్యాధికారులు ఉప కేంద్రాలలో పని తీరును పర్యవేక్షించాలన్నారు. ప్రతి రిపోర్టులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో అప్ లోడ్ చేయాలని, ఈ ఔషధి పోర్టల్లో మందుల వివరాలను ప్రతి రోజు నమోదు చేయాలన్నారు. టెలీ కన్సుల్టేషన్, ఈ సంజవనీ సేవలను మరింత మెరుగ్గా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, , జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కే ప్రసాద్, డీపీఎంవోలు రవీందర్ రావు వనకర్ సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, శ్రీరామ్ ఎన్ హెచ్ ఎం డి పీ ఓ రుక్మద్దీన్, ప్రాథమికఆరోగ్య కేంద్ర, వైద్య అధికారులు డాక్టరు జ్వలిత, డాక్టర్ రవి, చైతన్య, ప్రియాంక, నందనదేవి, శారద, మీరాజ్ ,పల్లె దవఖానా వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈత చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి గాయాలు


**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో గౌడ సంఘానికి సంబంధించిన వ్యక్తి ఏగోళపు నర్సయ్య సోమవారం సాయంత్రం కులవృత్తిలో భాగంగా ఈత చెట్టు గీస్తుండగా తాను కట్టుకున్న మోకు తెగి కింద పడడం జరిగింది. ఈత వనం బాగా ఉండటం వలన సోమ నుండి మంగళవారం ఉదయం వరకు ఎవరు చూడలేకపోయారు. ఉదయం 6:00 గం.లకు అరుపులు వినడంతో దగ్గరి వారు వెళ్లి చూసిన వారి సమాచారం మేరకు గౌడ సంఘ సభ్యులు వెళ్లి చూసేసరికి చెట్టు క్రింద పడి ఉన్నాడు. సుమారు 12:00 గంటలు ఈత వనంలోనే చావుతో పోరాటం చేసినాడు. గౌడ్ సంఘం అధ్యక్షులు బైరీ అంజయ్య గౌడ్ హుటా హుటిన అంబులెన్స్ ద్వారా సంఘ సభ్యుల సహకారంతో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబమైన నర్సయ్య గౌడ్ కు ప్రభుత్వ సహకారం అందించగలరని గౌడ సంఘం అధ్యక్షుడిగా బైరీ అంజయ్య గౌడ్ కోరుకుంటున్నాడు..

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ..

## - కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు..



**జమ్మికుంట అక్టోబర్ 22 (ది క్రైమ్ న్యూస్)**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన భోగం లక్ష్మి ఈనెల 18 న తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్ళింది. తాను తిరిగి వచ్చేవరకు ఇంటి దగ్గరే ఉన్న తన కూతురిని అప్పుడప్పుడు ఇంటి వైపు చూడమని తెలుపగా, తన కూతురు లక్ష్మి ఇంటికి వెళ్లి చూడగా తాళం పగలగొట్టి ఉండడం చూసి తన తల్లికి తెలుపగానే వచ్చి చూసేసరికి తొమ్మిది వేల నగదు, 1100 రూపాయల వెండి వస్తువులు పోయినాయని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



### కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఓబీ మట్టిని

# అమ్ముకుంటున్న సింగరేణి అధికారి

## మండల ట్రాక్టర్ అసోసియేషన్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** భూ నిర్వాసితుల ఇండ్ల నిర్మాణం కొరకు సింగరేణి ఆర్జీ-త్రీ యజమాన్యం వెసులుబాటు కల్పించిన ఓబీ మట్టిని కాంట్రాక్టర్లతో కలిసి సింగరేణి అధికారి అమ్ముకుంటున్నాడని రామగిరి ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు. మంగళవారం రత్నాపూర్ లో గల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్విరాన్మెంట్ అధికారి నాగేశ్వర్ రావు, జేసిబి ఓనర్ అరేపల్లి శ్రీనివాస్ తో కలిసి, స్థానిక ఒకరిద్దరు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై భూ నిర్వాసితులకు సింగరేణి యజమాన్యం కేటాయిస్తున్న ఓబీ మట్టిని అమ్ముకొని అక్రమ దానర్జనకు తెరాలెపరన్నారు. అన్ని అనుమతులతో ఓబీ మట్టిని రవాణా చేస్తున్న మా పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆర్జీ-త్రీ జీఎం సుధాకర్ రావు స్పందించి, సమగ్ర విచరణ జరిపి, ఇకనైనా భూనిర్వాసులకు కేటాయించిన ఓబి మట్టి అన్యాక్రాంతం కాకుండా చూడాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు నాడం లింగయ్య, , జూలపల్లి సత్తన్న, జీకే యాదవ్, తీగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సహాయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా రాపాక ప్రవీణ్



**మానకొండూర్(ది క్రైం న్యూస్):** సహాయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాపాక ప్రవీణ్, జిల్లా కార్యదర్శిగా శంషాబాద్ గ్రామానికి చెందిన బాకారపు కుమారస్వామిని నియమిస్తూ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ.... గత కొన్ని సంవత్సరాలుగా 4 రాష్ట్రాలలో ఎవరు రక్తం లేకుండా చనిపోకూడదన్న ఉద్దేశంతో ఎన్నో వేల మందికి రక్త దానాలు , తెల్ల రక్త కణాల దానాలు, ప్లాస్మా దానాల లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి సహయ ఫౌండేషన్ లో నన్ను సభ్యుడిగా చేర్చుకుని కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం నాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం



**కరీంనగర్ టౌన్, అక్టోబర్22(ది క్రైమ్ న్యూస్):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ లోని పలు పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన దాదాపు 1000 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల సందర్శనార్థం పోలీసుశాఖలోని వివిధ విభాగాల పనితీరును తెలిపే విధంగా పరేడ్ గ్రౌండ్ నందు పలు స్టాల్ లను ఏర్పాటు చేశామన్నారు. వాటిల్లో పోలీసులు వాడే తుపాకుల ప్రదర్శన, పోలీసు జాగిలాల ప్రదర్శన, సైబర్ క్రైమ్, యాంటీ నార్కోటిక్ సెల్ , షీ టీమ్, ట్రాఫిక్ పోలీసుల పనితీరు, అల్లరి మూకలను చెదరగొట్టుటకు వాడే స్మోక్ గన్ లు , వజ్ర వాహనాలను మరియు కమాండ్ కంట్రోల్ వాహనాలను ప్రదర్శన కొరకు ఉంచామని వాటన్నిటిపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఎ. లక్ష్మీనారాయణ , అడిషనల్ డీసీపీ ఏ ఆర్ అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ , మాధవి , నరేందర్ రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ , శ్రీధర్ రెడ్డి , కుమార స్వామి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ క్రీడలకు ఎంపికైన నల్లవెల్లి ఆనంది



రామగిరి(ది క్రైమ్ న్యూస్):- కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది జాతీయ క్రీడలకు ఎంపికయ్యారు. ఈనెల 25 నుండి29 వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జరుగుతున్న 39వ నేషనల్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలకు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి-శంకర్ ల రెండవ కుమార్తె ఎంపికైన నల్లవెల్లి ఆనంది ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్నది . ఈ సందర్భంగా ఆనంది కోచ్ రమేష్, రవీందర్ లు కమాన్ పూర్ ప్రముఖులు నల్లవెల్లి ఆనందిని అభినందించినారు.

## తొర్రూరులో జోరుగా అక్రమ ఇసుక రవాణా

- ఆకేరు వాగును అడ్డగా చేసుకొని అక్రమ ఇసుక దందా చేస్తున్న అక్రమదారులు

- పట్టించుకోని రెవెన్యూ అధికారులు



**తొర్రూర్, ది క్రైమ్ న్యూస్:** స్థానిక పట్టణ కేంద్రంలో ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా పట్టపగలే ఇసుకను తరలిస్తున్నారు. రెవిన్యూ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎవరైనా అధికారులకు సమాచారం అందించిన వెంటనే అక్రమ ఇసుక రవాణా చేసే అక్రమార్కులకు అధికారులే ఫోన్ చేసి, ట్రాక్టర్లను తప్పించుకోమని చెబుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోపాలని ఒక వైపు చెబుతున్న అధికారుల తీరు మాత్రం" కంచే చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై రెవిన్యూ అధికారులని వివరణ అడిగితే ఎలాంటి అనుమతులు లేవని చెప్పుకు రావడం విడ్డూరంగా ఉంది. అక్రమ ఇసుక రవాణా చేసే టాక్టర్లకు నెంబర్ ప్లేట్లు కూడా లేకుండా పగలు రేయి తేడా లేకుండా, మడిపల్లి, కంటాయపాలెం, నెల్లికుదురు మండలం, బ్రాహ్మణ కొత్తపల్లి, నరసింహుల పేట మండలం కొమ్ములవంచ గ్రామాల గుండా దాదాపు 20 ట్రాక్టర్లకు పైబడి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆకేరు వాగులో నీరు ఉన్నప్పటికీ నీటి నుండే ఇసుకను తోడి వేస్తున్నారు. ఇలాంటి అక్రమ దందాలకు అధికారుల అండదండలే పుష్కలంగా ఉన్నాయంటూ, గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణా ఈ విధంగానే కొనసాగిస్తే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతుల కుటుంబాలు రోడ్డున పడే రోజు దగ్గర్లోనే ఉన్నాయని , ఆకేరు వాగు పక్కన ఉన్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తొర్రూర్ రెవిన్యూ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ స్పందించి, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి, అక్రమ ఇసుక రవాణాకు, కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానికులు భావిస్తున్నారు. పట్టణంలోని పలు కాలనీల గుండా అతివేగంగా వెళుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నారని, పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారి బషీర్ ను వివరణ కోరగా ఇసుక తరలింపుకు ఎలాంటి అనుమతులు లేవని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ఇంచార్జ్‌గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, అక్టోబర్22(ది క్రైమ్ న్యూస్)** మార్చి 2025 లో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కరీంనగర్ జిల్లా బిజెపి పట్టభద్రుల ఎన్రోల్మెంట్ ఇంచార్జ్ గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి నియామకపు ప్రకటన చేశారు. హుజురాబాద్ మండలం చిన్న పాపయ్య పల్లి గ్రామానికి చెందిన నరెడ్ల ప్రవీణ్ రెడ్డి పది సంవత్సరాలు ఏబీవీపీ ఫుల్ టైమర్ గా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా తదనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల అసెంబ్లీ ప్రభారీగా,పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ అసెంబ్లీ ప్రభారీగా పని చేశారు. ఈ సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రుల ఎన్రోల్మెంట్ ఇన్చార్జిగా తనకు అవకాశం కల్పించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్కి,బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి,బీజేపీ శ్రేణులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ల్లో పట్టభద్రుల ఎన్రోల్మెంట్ కోసం పూర్తి సమయం కేటాయించి పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## కెనరా హెచ్ ఎస్ బి సి లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా చెక్కు అందజేత



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 22(ది క్రైమ్ న్యూస్)** వేములవాడకు చెందిన కాట్నపల్లి సరస్వతి జనవరి నెలల లో చనిపోయారు. కాన్ఫిన్ హెూమ్స్ లిమిటెడ్,కెనరా బ్యాంకు స్పాన్సర్డ్ లో 14,00,000/- లక్షల హెూమ్ లోన్ తీసుకున్నారు, 12-09-2022 లో సరస్వతి కెనరా హెచ్ ఎస్ బి సి లైఫ్ ఇన్సూరెన్సులో 14,00,000/- లోన్ కి ఇన్సూరెన్సు తీసుకున్నారు, జనవరి 2024లో కస్టమర్ చనిపోవడం వల్ల నామిని అయినా ఆమె కొడుకు కాట్నపల్లి సాయి రామ్ కి 12,00,000/- లక్షల రూపాయల చెక్కును అందజేశారు. కెనరా హెచ్ ఎస్ బి సి లైఫ్ ఇన్సూరెన్సు రీజినల్ హెడ్ మాట్లాడుతూ మా కంపెనీ క్లెయిమ్స్ ల విషయాలలో 99.9% లో ఉంది, దయచేసి చూసి ఆలోచించగలరని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాన్ఫిన్ హెూమ్స్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ సతీష్, కెనరా హెచ్ఎస్బిసి లైఫ్ ఇన్సూరెన్స్ రీజినల్ హెడ్ కార్తీక్ బి, క్లస్టర్ మేనేజర్ సునీత్, సేల్స్ ఆఫీసర్ రుద్రారం అనిల్‌కుమార్, డిఎస్ఎ పిట్టల సంతోష్ పాల్గొన్నారు.

## గ్రామాలలో పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహించకండి

- ఎంపీడీవో శైలజ రాణి



**రామగిరి (ది క్రైమ్ న్యూస్):** గ్రామాలలో పరిశుభ్రత తాగునీటిపై నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగిరి ఎంపీడీవో శైలజ రాణి అన్నారు. మంగళవారం రామగిరి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులు గ్రామ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో డయేరియా రాకుండ సురక్షితమైన త్రాగు నీటి సరఫరాజరగాలని,అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి పంచాయతీ కార్యదర్శులకు వివరించడం జరిగింది. మిషన్ భగీరథ వాటర్ గ్రామ పంచాయతీ అవసరాలకు సరిపడా సప్లై కాని సందర్భాల్లో గ్రామ పంచాయతీ నీటి వనరులను వాడేటప్పుడు ఏ ఈ, ఆర్డబ్ల్యూఎస్ పరిశీలించిన పిదప నే ఆ నీటిని సప్లై చేయాలని, ప్రతీ రోజు క్లోరినేషన్ చేయాలని, దాని రీడింగ్ ఆశ కార్యకర్తల ద్వారా చేయించాలని తెలుప డం జరిగింది. కార్యక్రమం లో ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ శృతి, ఎంపీవో ఉమేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులను తాలు పేరుతో ముంచింది బిఆర్ఎస్ ప్రభుత్వమే: ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**శంకరపట్నం (ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని తాడికల్, శంకరపట్నం, మొలంగూర్, గద్దపాక, ఆముదాలపల్లి, మెట్ పల్లి, లింగాపూర్ , కొత్తగట్టు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం మొలంగూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించి,కేశవపట్నంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..... రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుంటే, ప్రతిపక్ష పార్టీలు అడ్డుపడే విధంగా వ్యవహరిస్తున్నాయని, బీఆర్ఎస్ పాలనలో తాలు పేరిట క్వింటాలు 5 నుంచి 10 కిలోల వరకు తరుగు తీసి రైతులను నట్టేట ముంచిన గులాబీ నేతలు ఇప్పుడు నిస్సిగ్గుగా నీతులు వల్లిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. రైతుల ముందుకు వెళ్లేందుకు ముఖం లేని ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవడం లేదంటూ గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని,పండించిన ధాన్యంలో తేమ,తాలు, మట్టిపెళ్లలు లేకుండా చూడాలని, నాణ్యతను పట్టించుకోకుంటే నష్టపోవాల్సి వస్తుందని, సన్న వడ్లలో దొడ్డు వడ్లు కలపడటం వంటి చర్యలకు రైతులు స్వస్తి పలకాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి రైతులను కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, కొత్తగట్టు దేవస్థానం కమిటీ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుజాత, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు డాక్టర్ శ్రావణ్, తహసీల్దార్ భాస్కర్. ఎంపీడీవో ప్రభాకర్, ఈఈ అనితా సింఘ్నాథ్ పార్టీ నాయకులు గట్టు తిరుపతి, నాంపల్లి తిరుపతి, బండారు తిరుపతి, గరిగె ప్రభాకర్, సాంబయ్య, సంతోష్., గొట్టె మధు, శ్రనివాస్ రెడ్డి, పద్మ, పడైల త్రింల, జనగాం శ్రీనివాస్, జనగాం రాజయ్య, హెస్సామొద్దీన్, ఎండీ షారుఖ్, గొడిశాల రాజకొమురయ్య, దుర్గపు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ప్రారంభమైన యస్.జి.ఎఫ్ క్రీడా పోటీలు



**కరీంనగర్ ప్రతినిధి అక్టోబర్ 22(క్రైమ్ న్యూస్)** క్రీడల ద్వారా విద్యార్థులకు అనేక లాభాలు చేకూరుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో యస్.జి.ఎఫ్ అండర్ 19 చెస్, జడో, వాలీబాల్ మరియు ఉష పోటీల ప్రారంభోత్సవానికి యస్.జి.ఎఫ్ కార్యదర్శి మధు జాన్సన్ గారితో ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా క్రీడలలో పాల్గొని మానసిక ఉ ల్లాసాన్ని పెంపొందించుకోవాలని తద్వారా విద్యలో రాణించవచ్చని చెప్పారు. క్రీడా రంగాన్ని ఎంపిక చేసుకున్న వారు ఉద్యోగాలను సైతం సులభంగా సాధించడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవడంలో సఫలీకృతమవుతారని చెప్పారు. అదేవిధంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా నిపుణులైన అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ ఇప్పిస్తూ వివిద స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తున్నారు అని చెప్పారు. ప్రారంభోత్సవం సందర్భంగా క్రీడాకారులను వారు పరిచయం చేసుకొని శు భాభినందనలు తెలిపారు. ఈ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజన్న సిరిసిల్ల జగిత్యాల, పెద్దపల్లి మరియు కరీంనగర్ ప్రాంతాలలోని క్రీడాకారులు విచ్చేసి వారి యొక్క అసమాన ప్రతిభన చాటారు. ఈ కార్యక్రమంలో పీడీలు సరిత, సుష్మ, రాజశేఖర్, చందు, నారాయణ, విష్ణు, జూడో అఫిషియల్స్ ఎల్వి రమణ, సి. మహేందర్, ఎం.శ్రీధర్, సాయిచందర్, సాయిరామ్ యాదవ్, శ్యామ్, యోగ అఫిషియల్స్ వి. కిష్ణయ్య, రామకృష్ణ, ఆనంద్కిషోర్, స్వరూప చారి, ప్రవీణ్, ఉషు అఫిషియల్స్, విద్యాసాగర్, విక్రమ్, శ్రీనివాస్, వాలిబాల్ అఫిషియల్స్ శ్రీనివాస్, సతీష్, అశోక్, అనుట్రెడ్డి, చెస్ అఫిషియల్స్ అనూప్ కుమార్, సుజన్, కె. అరుణ్, ఆర్. రేవిక్, నితన్, పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.



## షీ టీం పై విద్యార్థులకు అవగాహన.

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి పాఠశాలలో పే టీం పై అవగాహన కల్పించారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ ఏ ఎస్ ఐ మల్లన్న ఆధ్వర్యంలో సెంటనరీ కాలనీ లోని వాణి సెకండరీ స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్, ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈ ఆహారాలు పచ్చిగా తినడం కంటే నానబెట్టి తింటే ఎక్కువ పోషకాలు భర్తీ అవుతాయి





అనేక రకాల ఆహారాలు ఉన్నాయి, వాటిలో కొన్ని పచ్చిగా తింటే మరింత ప్రయోజనకరంగా ఉంటాయి, కొన్ని వండినవి మరియు మరికొన్ని గుర్తుంచుకోవాలి.


తినడానికి ముందు కొన్ని ఆహారాలు తినాలని మీరు తగినంత సలహాలను విన్నారా? ఎందుకంటే రాత్రిపూట నానబెట్టిన తర్వాత కొన్ని ఆహారాలు ఆరోగ్యకరంగా మారుతాయి. గుర్తుచేసుకున్న ఆహారాలు అధిక పోషక విలువలను కలిగి ఉంటాయి మరియు ఆక్సలేట్స్ మరియు ఫైటేట్స్ వంటి పోషక నిరోధకాలను తొలగిస్తాయి. అదనంగా, కొన్ని ఆహారాలను ముందుగా నానబెట్టడం వల్ల శరీరం యొక్క రోగనిరోధక శక్తిని పెంచుతుంది, అనేక వైరల్ ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన ఆహారాన్ని తింటే, శరీరానికి తగినంత పోషణ లభిస్తుంది మరియు వాటి పోషక నాణ్యత వెంటనే పెరుగుతుంది. అలసటను పోగొట్టి, పొట్టను ఆరోగ్యంగా ఉంచి శరీరానికి శక్తిని అందిస్తుంది.

### గసగసాలు

గసగసాలు ఫోలేట్, థయామిన్ మరియు పాంతోతేనిక్ యాసిడ్ యొక్క ఉత్తమ వనరులలో ఒకటి. గసగసాలలో విటమిన్ బి ఉంటుంది, ఇది జీవక్రియ మరియు బరువు నిర్వహణలో సహాయపడుతుంది. దీనిని ఫ్యాట్ కట్టర్ అని పిలుస్తారు కాబట్టి, బరువు తగ్గాలనుకునే వ్యక్తులకు ఇది గొప్ప ఎంపిక. దీన్ని కడిగి శరీరంలో నిల్వ ఉండే కొవ్వును తగ్గిస్తుంది.

### మెంతులు

మెంతి గింజలు అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, ఇది ప్రేగులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం నుంచి బయటపడేందుకు ఇది చక్కటి మార్గం. ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ మెంతి గింజలు వేసి, ఉదయం ఖాళీ కడుపుతో త్రాగాలి. మీ జీర్ణకోశ ఆరోగ్యాన్ని అదుపులో ఉంచుకోవడానికి ఈ ఇంటి చికిత్సను క్రమం తప్పకుండా తీసుకోవాలి. మెంతి గింజలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ప్రయోజనకరంగా ఉంటాయి ఎందుకంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి.



### మామిడికాయలు

మామిడి చాలా మందికి ఇష్టమైన పండు. కానీ వాటి నుంచి వచ్చే తెల్లటి ద్రవం ఫైటిక్ యాసిడ్, యాంటీ న్యూట్రియంట్. తినడానికి ముందు మామిడి పండ్లను నానబెట్టడం వల్ల ఈ పోషక అవరోధం తొలగిపోతుంది. ఇది మామిడిని మరింత జీర్ణం చేస్తుంది, తక్కువ వేడిని ఉత్పత్తి చేస్తుంది మరియు పోషక సాంద్రతలను అందిస్తుంది. కాబట్టి మామిడికాయలను తినడానికి ముందు నానబెట్టాలి.

### అవిసె గింజలు

అవిసె గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. నానబెట్టిన అవిసె గింజలను తినడం వల్ల కొలెస్ట్రాల్ సమస్య ఉన్న రోగులకు వారి శరీరంలోని మంచి మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేయడం ద్వారా సహాయపడుతుంది. అవిసె గింజలో ఫైబర్ కూడా ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. మీ పొట్టను మంచి స్థితిలో ఉంచడానికి ఈ పదార్థాన్ని ఉదయం ఖాళీ కడుపుతో తినాలి.

### బాదం

రాత్రంతా నానబెట్టిన బాదంపప్పులు అధిక పోషకాలను కలిగి ఉంటాయి, అధిక రక్తపోటు మరియు చెడు కొలెస్ట్రాల్ నుండి ఉపశమనం కలిగిస్తాయి. నానబెట్టిన బాదంపప్పులను తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది, శరీరానికి శక్తినిస్తుంది మరియు చర్మం మెరుస్తుంది.

### ఎండుద్రాక్ష

ఎండుద్రాక్షలో ఐరన్ మరియు యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి మీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీ ఎండుద్రాక్షను రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజు ఉదయం తినడం వల్ల మీ చర్మం కాంతివంతంగా మారుతుంది. చాలా మంది మహిళలు ఇనుము లోపంతో బాధపడుతున్నారు మరియు ఎండుద్రాక్ష చికిత్సకు ఉత్తమ పరిష్కారం.

# చెట్టినాడ్ ఇడ్లీ పొడి

మీకు ఇడ్లీ పౌడర్ ఇష్టమా? ఇడ్లీ పొడితో దోసె తినని వారు ఎవరుంటారు? మీరు అదే సమయంలో చెట్టినాడ్ వంటకాలను ఇష్టపడుతున్నారా? తర్వాత ఇంట్లోనే చెట్టినాడ్ స్టైల్ ఇడ్లీ పౌడర్ ను తయారు చేసుకుని తినండి. ఈ చెట్టినాడ్ ఇడ్లీ పౌడర్ ఇడ్లీ దోసెకే కాదు రైస్ తో కూడా తింటే అద్భుతం. మీ ఇంట్లో మధ్యాహ్న భోజనంలో ఏం వేసుకుని తినాలి అనే ఆలోచన ఉంటే, చెట్టినాడ్ ఇడ్లీ పొడి ఉంటే చాలు, అందులో నెయ్యి వేసుకుని తినవచ్చు.చెట్టినాడ్ ఇడ్లీ పౌడర్ ఎలా చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా? చెట్టినాడ్ ఇడ్లీ పౌడర్ రిసిపి సాధారణ వంటకం క్రింద ఉంది. దీన్ని చదివి, రుచి ఎలా ఉందో మీ అభిప్రాయాలను మాతో పంచుకోండి.

**అవసరమైనవి:**

పప్పు - 1/2 కప్పు, వేరుశెనగ - 2 టేబుల్ స్పూన్లు, ఎండుమిరపకాయలు - 10, నువ్వులు - 1/2tsp, కరివేపాకు - కొద్దిగా, గుమ్మడికాయ పొడి - 1/4 tsp, ఉప్పు - రుచికి సరిపడా

**రెసిపీ తయారీ విధానం:**

ముందుగా పప్పు, శనగపప్పు, నువ్వులు, కరివేపాకులను విడివిడిగా వేయించి బాణలిలో వేసి చల్లారనివ్వాలి. తర్వాత మిక్సీ జార్ లో వేసి కొద్దిగా చల్లారిన పదార్థాలన్నింటి వేసి, ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత గాలి చొరబడని డబ్బాలో వేసి చెట్టినాడ్ ఇడ్లీ పొడి సిద్ధం చేసుకోవాలి. ఈ ఇడ్లీ పొడిని అవసరమైనప్పుడు నెయ్యితో కలిపి తింటే సూపర్ గా ఉంటుంది.

**గమనిక:**

ఇట్లీ పొడికి కావాలంటే ఇంకా పచ్చిమిర్చి వేసుకోవచ్చు. మీరు వేరుశెనగ వేయకూడదనుకుంటే, మీరు దానిని దాటవేయవచ్చు. నాణ్యమైన పప్పు పొడి మరియు నువ్వులు రెండింటినీ ఎల్లప్పుడూ వాడండి. అది ఒక్కటే మంచి రుచిని మరియు సువాసనను ఇస్తుంది.



# మీరు అతిగా నిద్రపోతున్నారా...

రాత్రి మంచి నిద్ర ఎంత ముఖ్యమో మనమందరం విన్నాము. కానీ ఇంతవరకు సరిగ్గా తీసుకోలేదు. అది మనకు అందించే అనేక ప్రయోజనాలను మనం మరచిపోతాము. మీరు నిద్రపోతున్నప్పుడు కూడా మానవ మనస్సు నిద్రపోదని గుర్తుంచుకోండి. ఇది చురుకైన మానసిక స్థితి, ఇక్కడ శరీరం తనను తాను రిపేర్ చేయడానికి, కణాలను పునరుత్పత్తి చేయడానికి, మన రోగనిరోధక వ్యవస్థ యొక్క పనితీరును పునరుద్ధరించడానికి మరియు మనస్సును శాంతపరచడానికి పనిచేస్తుంది. బరువు తగ్గడాన్ని ప్రోత్సహించడంలో నిద్ర ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.అయితే, చాలామందికి దాని గురించి తెలియదు. మంచి బరువు తగ్గించే ప్రయాణానికి ఆరోగ్యకరమైన నిద్ర కీలకం. అదే కారణంతో, బరువు తగ్గించే ప్రయాణంలో ఉన్నవారు విశ్రాంతి, కోలుకోవడం మరియు నిద్రకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాబట్టి, రాత్రి మంచి నిద్ర బరువు తగ్గడానికి సహాయపడుతుంది, నిద్రలేమి ఒక అవరోధంగా ఉంటుంది. ఈ కథనంలో, అదనపు కిలోల బరువును తగ్గించడంలో మరియు ఫిట్‌గా జీవించడంలో మీకు సహాయపడడంలో నిద్ర మంచి పాత్రను పోషించే కొన్ని ఇతర మార్గాలను ఇక్కడ మనం పరిశీలిస్తాము.



**నిద్రలేమి**

నిద్రలేమి, లేదా పేలవమైన, చెదిరిన నిద్ర విధానాలు జీవక్రియ మరియు హార్మోన్లలో మార్పులకు కారణమవుతాయి, ఇది ఆకలి మరియు ఆకలిని పెంచుతుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని తగ్గిస్తుంది. కాబట్టి, మీరు బరువు తగ్గాలనుకుంటే, మీరు మంచి నిద్రను మరియు మంచి ప్రశాంతమైన నిద్రను కలిగి ఉండాలి.ఈ ఎండలకు మీ శరీరం డీహైడ్రేషన్ కు గురికాకూడదనుకుంటే? ఇవి తినండిఈ ఎండలకు మీ శరీరం డీహైడ్రేషన్ కు గురికాకూడదనుకుంటే? ఇవి తినండి

**జీవక్రియను బలపరుస్తుంది**

మంచి రాత్రి నిద్ర శరీరం యొక్క జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. తగినంత నిద్ర లేని వ్యక్తులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. నిద్రలేమి జీవక్రియ అసాధారణతలకు దారితీస్తుంది. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది.

**ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది**

తగినంత నిద్ర ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు మానసిక స్థితిని పెంచుతుంది. ఒత్తిడి మరియు ఊబకాయం మధ్య లింక్ ఉంది. దీర్ఘకాలిక ఒత్తిడి అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఒత్తిడి మీ బరువు పెరగడానికి దారితీస్తుంది.ఒక్క వారంలో కొవ్వు తగ్గించుకోవాలనుకుంటున్నారా? శరీరాన్ని రీఛార్జ్ చేస్తుంది మరియు మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకుంటుంది మన మెదడు అన్ని సమయాలలో నడుస్తున్నప్పటికీ, దానికి విరామం అవసరం. నిద్ర మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది మరియు దానికి తగిన స్థలాన్ని ఇస్తుంది. మీరు ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు మంచి నిద్రను కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఎందుకంటే నిరంతరం పనిచేసే మెదడు బాగా తెలిసిన లేదా సరైన నిర్ణయాలు తీసుకోదు.



**శక్తి స్థాయిలను పెంచుతుంది**

మీరు బాగా విశ్రాంతి తీసుకుంటే, మరుసటి రోజు మీరు శక్తిని పొందుతారు. నిద్రలో ఉన్న శక్తిని శరీరం భద్రపరుస్తుంది. ఆ శక్తి రాబోయే రోజుల్లో ముఖ్యమైన పనులకు ఉపయోగించబడుతుంది.

**రోగనిరోధక శక్తిగా పనిచేస్తుంది**

నిద్రలేమి సమస్య కారణంగా మీరు వైరస్‌లు మరియు ఇన్‌ఫెక్షన్‌లకు గురయ్యే అవకాశం ఉంది. మనం నిద్రపోతున్నప్పుడు, శరీరం యొక్క వివిధ విధులకు ఉపయోగించే శక్తిని రోగనిరోధక వ్యవస్థ మాత్రమే ఉపయోగించుకుంటుంది. ఒక రాత్రి మంచి నిద్ర శరీరానికి సమతుల్య రోగనిరోధక వ్యవస్థను కలిగి ఉంటుంది, ఇది వివిధ ఇన్ఫెక్షన్లతో పోరాడగలదు. మనం నిద్రపోతున్నప్పుడు శరీరం స్వయంగా నయం అవుతుంది మరియు గాయాలు పగటిపూట కంటే రాత్రిపూట వేగంగా మానుతాయి.

**మంచి నిద్ర రొటీన్‌ను ఎలా అనుసరించాలి?**

ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడానికి మీరు ప్రతిరోజూ 7-9 గంటల నిద్రను పొందడం ముఖ్యం. మీరు నిద్రతో మిళితం చేయగల ఇతర అలవాట్లు ఉన్నాయి, ఇవి బరువు తగ్గడానికి మరియు మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో మీకు సహాయపడతాయి:కెఫిన్ వినియోగం తగ్గించాలి:పడుకునే ముందు మీ స్క్రీన్ మరియు గాడ్జెట్ వినియోగాన్ని నియంత్రించండి ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోండి. మిమ్మల్ని మీరు హైడ్రేట్ చేసుకోండి.



# చెరకురసం తీసేప్పుడు అల్లం, నిమ్మకాయ, పుదీనా కూడా కలిపి నలగ్గొడుతున్నారా..

ప్రపంచంలోని ఉష్ణమండల దేశాలన్నింటిలోనూ విరివిగా వాడుకలో ఉన్న పానీయం చెరకురసం. భారత ఉపఖండం, దక్షిణాసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో చెరకురసం విరివిగా దొరుకుతుంది. ఈ ప్రాంతాల్లో వేసవిలో చెరకురసం వినియోగం మరింత ఎక్కువగా ఉన్నాయి.చెరకురసం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. అయితే, చెరకురసం తీసే యంత్రం శుభ్రత, చెరకురసం అమ్మేచోట ఉన్న పరిసరాల శుభ్రత వంటివి కాస్త గమనించి తీసుకోవడం మంచిది.చెరుకు రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలుచక్కెర ఎక్కువగా ఉండే చెరకురసం ఇట్టే సూక్ష్మజీవులను ఆకర్షిస్తుంది. జాగ్రత్తలు తీసుకోకుండా, చెరకురసం తీసుకుంటే లేనిపోని వ్యాధుల బారినపడే ప్రమాదం లేకపోలేదు. చాలాచోట్ల చెరకురసం తీసేటప్పుడు అల్లం, నిమ్మకాయ, పుదీనా వంటివి కూడా కలిపి చెరకును నలగ్గొడతారు. వీటివల్ల రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. చెరకురసం తక్షణ శక్తిని, ఎండతాకిడి నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది. చెరకు రసంలోని క్యాల్షియం ఎముకలకు పటుత్వాన్ని ఇస్తుంది. ఇందులోని ఎంజైమ్స్ జీర్ణకోశంలోని సమతుల్యతను కాపాడి, కాలేయం పనితీరును మెరుగుపరుస్తాయి. తియ్యని రుచి కోసం రసాయనాలతో కూడిన కూల్‌డ్రింకుల కంటే సహజమైన తీపితో కూడిన చెరకురసం తీసుకోవడమే మేలు.

## ఉపాధి హామీ స్కీమ్ లో 650 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ, త్వరలో జిల్లాల వారీగా నోటిఫికేషన్లు..!!

రామగిరి(ది క్రైమ్ న్యూస్): రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో 650 ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జిల్లాల సంచాలకులను ఆదేశించింది. ఈ మేరకు జిల్లాల్లో అధికారులు చర్యలు చేపట్టారు. ఈ ఉద్యోగాల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయబోతున్నారు. ఈ ఉద్యోగాల భర్తీలో నిబంధనలను సడలింపు చేయనున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేయనున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 650 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉపాధి హామీ పని చేసే యువతకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ ఉద్యోగాలకు 2021-22, 2022-23, 2023-24, 2024-25 సంవత్సరాల్లో ఏదైనా ఒక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలోని మేట్, లేదా కూలీగా ఉపాధి హామీ పనికి 25 రోజులు హాజరై ఉన్నవారు మాత్రమే అర్హులు. ఈ పోస్టులను ఎంపికకు ఎటువంటి రాత పరీక్ష ఉండదు. కేవలం మెరిట్ ఆధారంగానే ఎంపిక ఉంటుంది. ఉద్యోగాలకు ప్రస్తుతం జిల్లాల వారీగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఆయా జిల్లాల్లో నోటిఫికేషన్స్ విడుదల చేస్తారు. ఆ తరువాత అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అప్లికేషన్ పెట్టుకోవాల్సి ఉంటుంది. ఫీల్డ్ అసిస్టెంట్స్ ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జిల్లా జల యాజమన్య సంస్థ పథక సంచాలకులకు ఆదేశించింది. కాబట్టి ఈ ఉద్యోగాల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీపై కొన్ని సడలింపులను కూడా తీసుకుంది. 2024-25 సంవత్సరంలో పని చేసిన పని దినాలను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశించింది. అలాగే పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అలాగే దానికి తోడు 25 రోజుల పాటు ఉపాధి హామీ పథకం కింద పని చేయాల్సి ఉంటుంది. 18 నుంచి 42 ఏళ్ల వయస్సు వయో పరిమితిని విధించింది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, బీసీలకు మూడేళ్లు సడలింపు ఉంటుంది. ఫీల్డ్ అసిస్టెంట్ల ఆదాయం నెలకు రూ.18 వేల నుంచి రూ.25 వేలు వరకు ఉండొచ్చు. స్థానిక గ్రామాల్లో యువతకు అవకాశం ఉంటుందని సమాచారం

## కేవీపీఎస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తా కెవిపిఎస్ లో చేరిన మంథని లింగన్న



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మంథని మండల కేంద్రంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావణ్ మంథని లింగన్న ను కెవిపిఎస్ కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు.మంథని మండల కేంద్రంలో ఈరోజు కెవిపిఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘంలో లింగన్న చేరడం జరిగింది. గతంలో కెవిపిఎస్ లో వివిధ హెూదాల్లో పనిచేసిన లింగన్న వ్యక్తిగత కారణాలవల్ల సంఘంలో పని చేయలేకపోయాడు కానీ అక్కడ వర్గాల కోసం నిరంతరం పనిచేస్తున్న కెవిపిఎస్ లో చేరి మళ్లీ తన వర్గ ప్రజల హక్కుల కోసం పోరాడాలని కెవిపిఎస్ లో కి ఆహ్వానించి కండువా కప్పిన కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రావణ్ ఈ సందర్భంగా మంథని లింగన్న మాట్లాడుతూ కేవీపీఎస్ అనే సంఘం అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుంది రాష్ట్ర వ్యాప్తంగా అనేక సామాజిక సమస్యలపై పోరాటాలు చేసి ప్రజల మన్ననలు పొందింది ,ప్రతి గ్రామంలో దళితులకు రెండు ఎకరాల స్మశాన వాటిక సాధించడంలో అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించింది అలాగే తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన దళితులపై దాడులు జరిగిన వెంటనే స్పందించే సంఘం కెవిపిఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, బావు రవి కేవీపీఎస్ నాయకులు ఇరుగురాల ప్రసాద్, నల్లి లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ కు ఘన సన్మానం



**ధర్మారం, అక్టోబర్ 22 (ది క్రైమ్ న్యూస్):** గ్రంథాలయ చైర్మన్ ను సన్మానించిన గౌడ సంఘం నాయకులు పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్ మంగళవారం రోజున సుల్తానాబాద్ లోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మానించిన వారిలో గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి లింగయ్య గౌడ్, పాలకుర్తి రాజేశం గౌడ్,తోడేటి మురళి గౌడ్, అనపురం లింగయ్య గౌడ్, బాలసాని చంద్రమౌళి గౌడ్, బాలసాని తిరుపతి గౌడ్ ఉన్నారు

## బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు రక్షణ పరికరాలు అందజేత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సంస్థ ఆర్జి-త్రీ పరిధిలోని ఓసిపి-టు డెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్టు కార్మికులకు సోమవారం కాంట్రాక్టర్ డి. తిరుపతి సంబంధిత రక్షణ పరికరాలైన టోపి, బూట్లు, చెమ్మన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ నాడెం శ్రీనివాస్, వెగోలపు సంతోష్, సెక్షన్ నాయకులు ఆర్. రాజేశం, పి. శ్రీనివాస్, పీ. భూమయ్య, ఏ. రాజేశం, బి. కుమార్ తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** పెద్దపల్లి జిల్లా మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం పురస్కరించుకొని వాల్ పోస్టర్ ను ఎం ఎల్ సి తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘ%శీ% తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, మున్నూరుకాపు రాష్ట్ర యువత అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్ , మున్నూరుకాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి పటేల్ ,మున్నూరుకాపు యువత గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చామల లవ కుమార్ పటేల్ ,మున్నూరుకాపు సంఘ%శీ% తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రం సంజీవ్ పటేల్ , మున్నూరుకాపు యువత సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మామిడి బాలకృష్ణ పటేల్ , మున్నూరుకాపు సంఘ%శీ% యువత గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీలు ఎన్నం వెంకట్ పటేల్, హరికృష్ణ పటేల్ మున్నూరు కాపు సంఘం తెలంగాణ జూబ్లీహిల్స్ ఇంచార్జ్ సర్వ శ్రీనివాస్ పటేల్ పాల్గొన్నారు .



# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన డీజేఎఫ్ జిల్లా కమిటీ

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ డీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామగిరి మండల తహసిల్దార్ రామచంద్ర రావు కు వినతి పత్రం జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి కుమార్ ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి కుమార్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా యూనియన్లు మీడియాలు అనే వివక్షత లేకుండా, చిన్న పెద్ద అనే తారతమ్యం చూపకుండా అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని అన్నారు. చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు, డిజిటల్ మీడియా, పిడిఎఫ్ పత్రికలు, యూట్యూబ్ వెబ్ న్యూస్ ఛానల్ లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అందరికీ ప్రభుత్వ ఫలాలు దక్కాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సభ్యతం లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు కల్లెపెల్లి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు పోలు దాసరి రజిత, సమన్వయ కమిటీ చైర్మన్ తాండ్ర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పోతుల జాన్, జిల్లా ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్, రామగుండం మండలం అధ్యక్షుడు మామిడి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తిత్తి కోర్టు పెట్టి ఐదేళ్ళు జనాల్ని, ప్రభుత్వాన్ని మోసం చేసిన కిలాడీ

**గుజరాత్ ,** గాంధీనగర్‌లో ఓ కిలాడీ ఓ ఉత్తుత్తి కోర్టు పెట్టి అనేక కేసుల్లో తీర్పులు ఇచ్చాశాడు. నకిలీ జడ్జిలు, న్యాయవాదులు, నకిలీ ఉద్యోగులతో నిజమైన కోర్టులాగానే నడిపాడు మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ అనే కిలాడీ. 2019 నుంచి ఈ సివిల్ కోర్టు నడుస్తున్నప్పటికీ ఎవ్వరూ కనిపెట్టకపోవడం విచిత్రం. అనేక భూ తగాదాలను తన కోర్టులో ఈయన తీర్పులిచ్చాడు. గాంధీ నగర్ లో ఓ పెద్ద బిల్డింగ్ ను రెంట్ కు తీసుకొని దాన్ని నిజమైన కోర్టులాగా తీర్చి దిద్దిన మోరిస్ శామ్యూల్ తానే న్యామూర్తి అవతారమెత్తాడు. ఆయన నియమించిన నకిలీ లాయర్ల ద్వారా ఈ కోర్టులో సివిల్ తగాదాలను, ముఖ్యంగా భూ తగాదాలను తనకు ఎక్కువ డబ్బులు ఇచ్చే వారికి అనుకూలంగా తీర్పులు ఇచ్చేవాడు. అసలైన కోర్టు ఆర్డర్ల మాదిరిగానే ఆర్డర్లను జారీ చేసేవాడు. ఐదేళ్ళపాటు ఆ కిలాడీ ఫేక్ న్యాయమూర్తి నిర్వహించిన ఫేక్ కోర్టు ఇంత కాలాని బైటపడింది. ఈ ఫేక్ న్యాయమూర్తులో అప్పీల్ దాఖలు చేశాడు దానికి తాను జారీ చేసిన మోసపూరిత ఆర్డర్‌ను జత చేశాడు. దీన్ని కోర్టు రిజిస్ట్రార్ హార్దిక్ దేశాయ్ కనిపెట్టాడు. ఇది మోసపూరితమైనదని ఆయనకు అర్థమవగానే రిజిస్ట్రార్ పోలీసులకు పిర్యాదు చేశాడు. రిజిస్ట్రార్ ఫిర్యాదును అనుసరించి, కరంజ్ పోలీసులు ఇండియన్ పీనల్ కోడ్ (%ఖ్రాజ%) సెక్షన్లు 170 (ప్రభుత్వ సేవకుడిగా ఏదైనా పదవిని నిర్వహిస్తున్నట్లు నటించడం) , 419 (వ్యక్తిగతంగా మోసం చేయడం) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. న్యాయమూర్తిగా నటిస్తూ ప్రజలను మోసం చేశాడని ఆరోపిస్తూ, న్యాయపరమైన వివాదాలను పరిష్కరించేందుకు సమర్థ న్యాయస్థానం ద్వారా తనను ఆర్బిట్రేటర్‌గా నియమించినట్లు అనుకూలమైన ఉత్తర్వులు జారీ చేసినందుకు నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.



# రాజకీయ పబ్బం కోసం విమర్శలు!

తెలంగాణ, ఆంధ్రాలో విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాలు తమది ..ఒక్కటే రాగం అన్న చందంగా విమర్శలతో కాలం గడుపుతున్నారు. అప్పుడే కొంపలు అంటుకు పోయాయని, తాము ఉంటే అంటుకునేవి కావన్న రీతిలో గగ్గోలు పెడుతున్నారు. విమర్శలకు హద్దులు ఉండవన్న రీతిలో రెండు పార్టీల నేతలు రోజూ ఏదో ఒక అంశం తీసుకుని పదేపదే విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే ఒకరోజు విలేదియాతో మాట్లాడడం, మరుసటి రోజు దానినే ట్విట్టర్ ద్వారా వల్లించడం, తరవాతి రోజు దానిపై సొంత పత్రికల్లో కథనాలు రాయించడం అలవాటు చేసుకున్నారు. నవ్విపోదురు గాక నాకేంటన్న చందంగా ..గత పాపాలను ప్రజలు మరచి పోవాలన్న ఏకైక లక్ష్యంతో జంకూగొంకూ లేకుండా విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్, హరీష్ రావులు ఈ అబద్దాల ప్రచారంలో ఆరితేరారు. అధికారంలో ఉన్నప్పుడు వివిధ మార్గాల్లో సొంత ఆదాయం పెంచుకున్న వీరు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబు ను, రేవంత్‌ను అడ్డగోలుగా దోచుకుంటున్నారని గగ్గోలు పెడుతున్నారు. అధికారమంటే దోచుకోవడమే అన్న చందంగా ఐదేళ్లు జగన్, పదేళ్లు బిఆర్ఎస్ నేతలు దోచుకున్నది ప్రజలు మరచి పోలేదు. ప్రభుత్వ వనరులను,ఖజానాను కొల్లగొట్టి తమ సొంత వనరులు సమకూర్చుకున్న నేతలుగా చరిత్రలో వీరు నిలిచి పోయారు. అసలు ఎపి విభజన జరిగిందే వీరి ఆదాయాలు పెంచడానికి అన్న చందంగా రాష్ట్రాల తీరు మారింది. అప్పులతో కుదేలు చేశారు. జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. ఎపిలో లిక్కర్ పాలసీతో నాసిరకం మద్యం సరఫరా చేసిన జగన్ అడ్డంగా దోచుకున్నారు. నీతి, నిజాయితీ, విలువలు, విశ్వసనీయత వంటి మాటలు వల్లెవేస్తూ..గతమంతా బంగారు మయం చేశామని ఈ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజలపై వల్లమాలిన ప్రేమను ఒలకబోస్తున్నారు. జర్నలిస్టులంటే అయ్యో అంటూ రాగాలు తీస్తున్నారు. ప్రజలను ఛీదరించుకునే స్థాయికి దిగజార్చి, వారిని కనీసం దరిచేరకుండా పాలన చేసి, సిఎం కలవాల్సిన అవసర మేముందని దబాయింపు మటలు మాట్లాడిని నేతలు ఇప్పుడు ప్రజలపై ఎక్కడ లేని ప్రేమను ఒలక బోస్తున్నారు. మల్లన్నసాగర్‌లో ప్రజల జీవితాను ముంచేసిన కెసిఆర్ బృందం ఇప్పుడు మూసీ మురికి బాధితుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారు. దోచుకోవడమే పాలన అన్నచందంగా సాగిన వీరి ఆగడాలను భరించలేకే ప్రజలు అధికారం నుంచి దించేశారు. సంక్షేమం పేరిట ప్రజలకు డబ్బు పందేరాలు సాగించి, అదే అభివృద్ధి అని నమ్మించి ఎన్నికల్లో ఓటమి పాల్కెనా వీరికి జ్ఞానోదయం కలగడం లేదు. ఆనాడు దూరం పెట్టిన ప్రజలపై ఇప్పుడు ఎక్కడలేని మమకారం పుట్టుకొస్తోంది. ఓటమి ఎందుకు ఎదురైందో తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం ఆత్మవంచన చేసుకోవడం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షంలో కూర్చోవడానికి కూడా సిద్ధంగా లేని నేతలు.. ముఖ్యమంత్రిగా మాత్రమే ఉండాలనుకుంటున్న నేతలను ప్రజలు సమయం చూసి వాతలు పెట్టారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు హైదరాబాద్‌లో నివసించడమేమిటని ప్రశ్నించిన జగన్ ఇప్పుడు తాను బెంగళూరులోని ప్యాలెస్‌లో ఎందుకు సేదదీరుతున్నారో చెప్పాలి. అలాగే అసెంబ్లీకి రాని, ప్రజల సమస్యలను పట్టించుకోని ఫామ్‌హౌజ్ కే పరిమితమైన కెసిఆర్ విపక్షనేతగా ఉండాలా అన్నది కూడా ప్రజలు ఆలోచించాలి. ఇలాంటి వారిలో పరివర్తన వస్తుందని, రావాలనుకోవడం అమాయకత్వమే అవుతుంది. అధికారంలో ఉన్నప్పుడు చెయ్యాల్సిన దురాగతాలన్నీ చేసి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి, పత్రికా స్వేచ్ఛ గురించి, పోలీసుల వేధింపుల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇది చాలదన్నట్లు ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిగితే తమదే అధికారం అని బిఆర్ఎస్ తమ బాకా పత్రికలో కథనాలు రాయించు కుంటోంది. తెలంగాణలోమూసీ మురికి వదలకూడదు. అక్రమంగా రైతుబంధును అమలు చేసిన తీరును అడ్డుకోరాదు. అక్రమంగా బతుకమ్మ చీరల పేరుతో జరిగిన అన్యాయాలను నిలదీయరాదు. నిరుద్యోగులకు టోపీ పెట్టిన వైనాన్ని నిలదీయరాదు. మిష్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, ధరణి అవినీతుల గురించి మాట్లారాదు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన జరగాలని ఆకాక్షించి గ్రూప్ పరీక్షలు నిర్వహిస్తే వాటిని అడ్డుకోవడం అలవాటు చేసుకున్నారు. రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ముఠాలు తయారయ్యాయి. ఇదంతా చూస్తున్న తెలుగు ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలకు తగిన శాస్తి జరిగిందని సరిపెట్టుకుంటున్నారు. ప్రజలను కలవాల్సిన అవసరం సిఎంకు ఏమిటన్న కెటిఆర్ నిజాలు గ్రహించడం లేదు. హరీష్‌రావు కూడా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. దుష్ట సంప్రదాయాలకు తలపడితే దాని పర్యవసానాలు ఇలాగే ఉంటాయి. విలేదియాపై అక్కసు వెళ్లగక్కిన ఇరు రాష్ట్రాల పెద్దలు ఇప్పుడు విలేదియాపై ప్రేమ ఒలక బోస్తున్నారు. ఎపిలో ఇప్పుడు పోలీసు కేసులు, వేధింపులు, పత్రికా స్వేచ్ఛ అంటూ జగన్ అండ్ కో గగ్గోలు పెట్టడం చూస్తే జాలేస్తోంది. అయితే గతంలో అధికారం అడ్డు పెట్టుకుని అక్రమాలకు పాల్పడి, అవినీతికి తెగించి, ఆర్థిక విధ్వంసం సృష్టించిన వారిపై చర్యలు ఉండాల్సిందే. లేనిపక్షంలో అలాంటి వారిలో లెక్కలేనితనం పెరుగుతుంది. తమకేవీరీ కాదులే అన్న ధీమా రాజకీయ నేతల్లో రాకూడదు. జవాబుదారీతనం తీసుకుని రావాలి. ఇకపోతే గత పదేళ్లలో తెలంగాణను దోపిడీ చేశారని, కాళేశ్వరంను ఎటిఎంలా వాడుకున్నారని గగ్గోలు పెట్టిన బిజెపి నేతలు కూడా బిఆర్ఎస్ నేతలతో కలసి వంతపాడడం శోచనీయం. ఇద్దరు కేంద్రమంత్రులు తెలంగాణ అభివృద్ధి గురించి కాకుండా ప్రభుత్వం కాళ్లల్లో కట్టెల్లు పెడుతున్నారు. బిఆర్ఎస్ నేతలకు వంత పాడేలా విమర్శల చేస్తున్నారు. నిర్మాణాత్మక పాత్ర పోషించడలో వీరు విఫలం అయ్యారు. నరేంద్రమోడీ పాలనే బ్రహ్మాండంగా ఉందని ప్రచారం చేసుకుంటే సరిపోదు. ప్రజలు ఏమనుకుంటున్నారో ఈ ఇద్దరు కేంద్రమంత్రులు తెలుసుకుంటే మంచిది. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను, వారు ఎదుర్కొంటున్న సమస్యలను బిజెపి చర్చించాలి. అలా చేసే ధైర్యం ఉందా అన్నది చెప్పాలి.

# రెస్టారెంట్ స్టైల్ డ్రాగన్ చికెన్



మనం రెస్టారెంట్లకు వెళ్లినప్పుడు ఇంట్లో వండని ఆహారపదార్థాలను మాత్రమే కొని తింటుంటాం. అలాంటి రెస్టారెంట్‌కి వెళ్లినప్పుడు చాలా మంది కొని తినే చికెన్ రిసిపి ఏదైనా ఉందంటే అది డ్రాగన్ చికెన్. ఎందుకంటే మనం ఇంట్లో వీటిని ఎక్కువగా తినము. అయితే ఈ డ్రాగన్ చికెన్ ఇంట్లోనే సులభంగా చేసుకోవచ్చు. అది కూడా పండగల సమయంలో మాంసాహారం వండేటప్పుడు ఇలా కూడా చేస్తే అద్భుతంగా ఉంటుంది.మీరు రెస్టారెంట్ స్టైల్ డ్రాగన్ చికెన్‌ని ఎలా తయారు చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా? క్రింద రెస్టారెంట్ స్టైల్ డ్రాగన్ చికెన్ రెసిపీ యొక్క సాధారణ వంటకం ఉంది. దీన్ని చదివి, రుచి ఎలా ఉందో మీ అభిప్రాయాలను మాతో పంచుకోండి.

**అవసరమైనవి:**

బోన్‌లెస్ చికెన్ – 500 గ్రా (పొడవాటి ముక్కలుగా కట్ చేసుకోవాలి), కొత్తిమీర – కొద్దిగా, నూనె – వేయించడానికి సరిపడినంత, నానబెట్టడానికి ..., సోయా సాస్ – 2 టేబుల్ స్పూన్లు, కారం వెల్లుల్లి పేస్ట్ – 2 టేబుల్ స్పూన్లు, గుడ్లు – 1, మైదా – 1/2 కప్పు, మొక్కజొన్న పిండి – 1/4 కప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్ – 1 టేబుల్ స్పూన్, ఉప్పు – రుచికి సరిపడా, మిరియాలు – 1 టేబుల్ స్పూన్, అజినమోటో – 1/4 tsp

**సాస్ చేయడానికి...**


నూనె – 2 టేబుల్ స్పూన్లు, మిరపకాయ – 3, జీడిపప్పు – 20, పెద్ద ఉల్లిపాయ – 1 (సన్నగా తరిగినవి), పెద్ద ముక్కలు – 1 (పొడిలో తరిగినవి), అల్లం వెల్లుల్లి పేస్ట్ – 1 టేబుల్ స్పూన్, కారం వెల్లుల్లి పేస్ట్ – 1 టేబుల్ స్పూన్, సోయా సాస్ – 2 టేబుల్ స్పూన్లు, టొమాటో కెచప్ – 1/4 కప్పు, ఉప్పు – రుచికి సరిపడా, అజినమోటో – 1/4 టీస్పూన్ (అవసరం అయితే), చక్కెర – 2 టేబుల్ స్పూన్లు

**రెసిపీ:**

ముందుగా చికెన్ ను బాగా కడిగి గిన్నెలోకి తీసుకోవాలి. తర్వాత అందులో నానబెట్టడానికి ఇచ్చిన పదార్థాలన్నీ వేసి బాగా కలిపి, 15 నిమిషాలు నాననివ్వాలి. తర్వాత ఓవెన్‌లో ఫ్రైయింగ్ పాన్ పెట్టి, వేయించడానికి కావల్సినంత నూనె పోసి, వేడయ్యాక చికెన్ ముక్కలను వేసి బంగారు రంగు వచ్చేవరకు బాగా వేయించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత ఓవెన్ లో మరో ఫ్రైయింగ్ పాన్ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నూనె పోసి వేడి అయ్యాక అందులో పచ్చిమిర్చి, జీడిపప్పు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. తర్వాత ఉల్లిపాయలు, వెజ్‌లు వేసి బాగా వేయించి, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. తర్వాత చిల్లీ గార్లిక్ పేస్ట్, సోయాసాస్, టొమాటో కెచప్, ఉప్పు, అజినమోటో, పంచదార వేసి బాగా గిలకొట్టాలి. 2 నిమిషాల పాటు బాగా ఆరబెట్టి కాస్త చిక్కబడే వరకు తిప్పాలి. తర్వాత వేయించిన చికెన్ ముక్క లను వేసి బాగా కది లించి పైన కొత్తి మీర చల్లితే రుచికరమైన రెస్టారెంట్ స్టైల్ డ్రాగన్ చికెన్ రెడీ.

# జ్ఞాపకశక్తి కోల్పోకుండా ఉండటానికి తినాల్సిన ఆహారాలు ఇవి!

ప్రపంచ అల్జీమర్స్ డే 21 సెప్టెంబర్ 2022. అల్జీమర్స్ అనేది దీర్ఘకాలిక మెదడు వ్యాధి. ఇది మెదడులో క్షీణతకు కారణమవుతుంది. ఇది చిత్తవైకల్యం యొక్క ఒక రూపం మరియు 65 ఏళ్ల పైబడిన వారిని ప్రభావితం చేయవచ్చు. అల్జీమర్స్ వ్యాధికి ప్రధాన ప్రమాద కారకాలు జన్యుశాస్త్రం, వయస్సు మరియు కుటుంబ చరిత్ర. అల్జీమర్స్ వ్యాధిని నివారించడానికి, అభిజ్ఞా శిక్షణ, యాంటీఆక్సిడెంట్-రిచ్ ఫుడ్స్ తినడం, సామాజికంగా చురుకుగా ఉండటం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు ధూమపానం మానేయడం అవసరం. ఎందుకంటే ఇవి వైద్యులు సూచించిన నివారణ చర్యలు.ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల అల్జీమర్స్ వ్యాధి ప్రభావాలను నివారించవచ్చు. అల్జీమర్స్ వ్యాధి కేవలం దూరంగా ఉండదు. ఈ లక్షణాలు క్రమంగా కనిపించడం ప్రారంభిస్తాయి. అది మెల్లగా మెదడును క్షీణింపజేస్తుంది. ఇప్పుడు అల్జీమర్స్ వ్యాధి యొక్క కొన్ని సాధారణ లక్షణాలను చూద్దాం.




**అల్జీమర్స్ వ్యాధి లక్షణాలు:**

జ్ఞాపకశక్తి కోల్పోవడం, వ్యక్తిగత పరిశుభ్రత తగ్గింపు, సమస్య పరిష్కార నైపుణ్యాలు లేకపోవడం, సాధారణ పనులు కూడా చేయలేకపోవడం, మానసిక స్థితి మరియు వ్యక్తిత్వంలో మార్పులు, రాయడం మరియు మాట్లాడడంలో సమస్యలు

**అల్జీమర్స్ వ్యాధికి ఉత్తమ ఆహారాలు**

అల్జీమర్స్ వ్యాధికి చికిత్స లేదు. అయినప్పటికీ, వ్యాధి ప్రారంభ దశలో ఆహారం మరియు జీవనశైలిలో కొన్ని ఆరోగ్యకరమైన మార్పులు చేయడం వల్ల అల్జీమర్స్ వ్యాధి పురోగతిని నెమ్మదిస్తుంది. మైండ్ డైట్ అనేది అభిజ్ఞా క్షీణత ప్రక్రియను మందగించడానికి మరియు అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడానికి ఉత్తమమైన ఆహారం. ఇది మధ్యధరా మరియు ఆహారాల యొక్క హైబ్రిడ్. అల్జీమర్స్ వ్యాధి యొక్క పురోగతిని నిరోధించడంలో సహాయపడే ఆహారాలు క్రింద ఉన్నాయి.

**చేపలు**

చేపలు మరియు ఇతర సముద్ర ఆహారాలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి. అభిజ్ఞా ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు మెదడు పనితీరును రక్షించడానికి ఇది చాలా ప్రభావవంతమైన పోషకం. మీరు ఈ పోషకాన్ని పొందాలనుకుంటే, మీరు వారానికి ఒకసారి సాల్మన్, ట్యూనా, హెర్రింగ్స్ మరియు సార్డినెస్ వంటి చేపలను జోడించవచ్చు.రోజంతా కంప్యూటర్ ముందు కూర్చుని పని చేస్తున్నారా?: ఐతే ఆరోగ్యంగా ఉండాలంటే ఈ చిట్కాలను చదవండిరోజంతా కంప్యూటర్ ముందు కూర్చుని పని చేస్తున్నారా?: ఐతే ఆరోగ్యంగా ఉండాలంటే ఈ చిట్కాలను చదవండి

**ఆకు కూరలు**

మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్లు మరియు అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో మరియు మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయి. ఈ పోషకాలు బచ్చలికూర, కాలే, కొల్లార్డ్స్ మరియు బ్రోకలీ వంటి ఆకుపచ్చ ఆకు కూరలలో పుష్కలంగా ఉంటాయి. ఈ రకమైన కూరగాయలను మీ ఆహారంలో వారానికి 6 సార్లు క్రమం తప్పకుండా చేర్చుకోండి.

**గింజలు**

వాల్‌నట్స్, వేరుశెనగ, జీడిపప్పు మరియు బాదం వంటి అనేక రకాల నట్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. వారానికి 5 సార్లు గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**బీన్స్**

మార్కెట్లలో చాలా రకాల బీన్స్ అందుబాటులో ఉన్నాయి. మీ ఆహారంలో బీన్స్‌ను వారానికి 2-3 సార్లు చేర్చుకోవడం మంచిది. ఎందుకంటే బీన్స్‌లో ఫైబర్ మరియు ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. అదే సమయంలో ఇందులో కొవ్వు మరియు కేలరీలు తక్కువగా ఉంటాయి. కాబట్టి దీన్ని డైట్‌లో చేర్చుకోవడం తెలివైన పని.

**బెర్రీలు**

యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే బెర్రీలు అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో గ్రేట్ గా సహాయపడుతాయి. ఇందులో పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి మరియు తక్కువ కేలరీలు కూడా ఉంటాయి. కాబట్టి మీ ఆహారంలో స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, రాస్ప్బెర్రీస్ వంటి వివిధ రకాలైన బెర్రీలను వారానికి రెండుసార్లు తినడానికి ప్రయత్నించండి.

# టీనేజ్ పిల్లలతో ఎలా ఉంటున్నారు?

కాలం మారుతున్న కొద్దీ పిల్లలను పెంచే పద్ధతులు మారి పోతున్నాయి. ముఖ్యంగా టీనేజ్ పిల్లల విషయంలో కొంతమంది తల్లిదండ్రులకు సవాల్‌గా మారుతోంది.

నేటి తరంలో కొంతమంది పిల్లలు చిన్న చిన్న విషయాలకు కూడా తల్లిదండ్రులతో గొడవపడుతున్నారు. తమకు కావాల్సిన వాటిని పొందడానికి అలకబూనుతున్నారు. ఇలా టీనేజ్ వయసుకి వచ్చిన తర్వాత పిల్లలకు తల్లిదండ్రులకు మధ్య పలు రకాల వైరుధ్యాలు వస్తున్నాయని రిలేషన్‌షిప్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో టీనేజ్ పిల్లలతో సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఎలా పరిష్కరించుకోవాలో తెలుసుకుందామా...

**సమస్య మూలాన్ని తెలుసుకోండి...**

కొన్ని సందర్భాల్లో టీనేజ్ పిల్లలు తమ సమస్యలను తల్లిదండ్రులకు చెప్పుకోలేరు. ఈ క్రమంలో వారి సమస్యలను తల్లిదండ్రులకు పరోక్ష పద్ధతిలో చెప్పడానికి ప్రయత్నిస్తుంటారు. ఫలితంగా కొన్ని సందర్భాల్లో వారి కోపానికి కారణమవుతుంటారు. ఇలాంటప్పుడు ఇరువురి మధ్య సంఘర్షణ ఉన్న సంగతి తెలుస్తుంది కానీ, అసలు సమస్య అర్థం కాదు. కాబట్టి, కొంచెం ప్రశాంతంగా ఆలోచించి అసలు కారణాన్ని అన్వేషించడం ఉత్తమమైన మార్గం అంటున్నారు నిపుణులు. కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులు చిన్న విషయాలకే కోప్పడుతుంటారు. దానికి కారణం పిల్లల భవిష్యత్తు గురించే అయినా అది అనర్థాలకు దారితీసే అవకాశం లేకపోలేదు. కాబట్టి, పిల్లలతో ఏదైనా సమస్య వచ్చినప్పుడు మొదట అసలు కారణాన్ని అన్వేషించే ప్రయత్నం చేయండి.

**గీత దాటొద్దు...**

కొన్నిసార్లు పిల్లలు చేసే పనులు తల్లిదండ్రులకు విపరీతమైన కోపాన్ని తెప్పిస్తుంటాయి. ఇలాంటప్పుడు వారు తమ సహనాన్ని కోల్పోయి ప్రవర్తించే అవకాశం ఉంటుంది. దాంతో తల్లిదండ్రులు కొంచెం ఎక్కువగా ప్రతిస్పందించే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడే సహనంగా ఉండాలంటున్నారు నిపుణులు. ఆవేశంలో నిర్ణయాలు తీసుకోకుండా కొంత సమయం తర్వాత వారితో మాట్లాడడం మంచిదంటున్నారు. ప్రశాంతంగా ఉన్నప్పుడే పిల్లలు తల్లిదండ్రులు చెప్పే మాటలను స్వీకరించడానికి ఎక్కువ అవకాశం ఉంటుందంటున్నారు.

**ముందుగానే గుర్తించాలి...**

మోడ్రన్ దుస్తులు ధరించడం, కాలేజీకి డుమ్మా కొట్టడం, చెప్పకుండా స్నేహితులతో టూర్లు వేయడం వంటి వాటి వల్ల పిల్లలకు తల్లిదండ్రులకు మధ్య వైరుధ్యాలు ఎక్కువగా వస్తుంటాయి. వీటిని తగిన సమయంలో పరిష్కరించుకోకపోతే భవిష్యత్తులో పలు రకాల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి, జరగబోయే నష్టాన్ని ముందుగానే అంచనా వేసి దానికి తగ్గట్టుగా జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు.

**మీరూ పాటించాలి..**


టీనేజ్ పిల్లలను దండించాల్సి వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. అతిగా స్పందించకూడదు. సాధ్యమైనంత వరకు వివరంగా చెప్పే ప్రయత్నం చేయండి. వారు చేసే పనుల వల్ల భవిష్యత్తులో ఎలాంటి నష్టాలు వస్తాయి వంటి వివరాలు సున్నితంగా వివరించాలి. తద్వారా వారిలో మార్పు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే వారికి ఏవైనా నిబంధనలు పెట్టినప్పుడు మీరు కూడా ఆచరించాల్సి ఉంటుంది.



**వారికి సమయం ఇవ్వండి...**

కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలు ఎంత చెప్పినా వినడం లేదని బాధపడుతుంటారు. అయితే మీ ప్రయత్నాలు మీరు చేసినప్పుడు వారికి కొంత సమయం ఇవ్వాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే మార్పు అందరిలో ఒక్క రోజులోనే రావాలనే నియమేమీ లేదు. కాబట్టి, మీరు చెప్పాలనుకున్న విషయాలు చెప్పిన తర్వాత వారికి కొంత సమయం కేటాయించండి. అప్పటికీ ఫలితం రాకపోతే మరోసారి పిల్లలకు చెప్పే ప్రయత్నం చేయండి.

# విటమిన్లు మరియు ప్రోటీన్లు శరీరానికి ఎందుకు చాలా ముఖ్యమో తెలుసా



“మనం తినేది మనమే” అనేది సార్వత్రిక మరియు ప్రసిద్ధ సామెత. ఇది నిజం కూడా. ఎందుకంటే సమతుల్య ఆహారం మన శరీరానికి చాలా అవసరం. మన శరీరం మంచి పోషకాహారం పొందడానికి, బలమైన ఓర్పును కలిగి ఉండటానికి, మన రోగనిరోధక శక్తిని పెంచడానికి, ఇన్‌ఫెక్షన్‌లకు వ్యతిరేకంగా పోరాడటానికి మరియు మన శరీరంలోని ఆరోగ్యకరమైన కణాలను పునరుత్పత్తి చేయడానికి సమతుల్య ఆహారం అవసరం.ప్రోటీన్ లోపం ఉంటే, పిల్లలు మరియు యుక్తవయసులో శారీరక ఎదుగుదల చాలా తక్కువగా ఉంటుంది. ఎడెమా అని పిలువబడే శరీరంలో నీటి వాపు పెరుగుతుంది. పోషకాహార లోపం ఉన్న పిల్లలకు అపానవాయువు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు, బలహీనమైన ఎముకలు మరియు పగుళ్లు, పెళుసుగా ఉండే గోర్లు, జుట్టు రాలడం మరియు కండర ద్రవ్యరాశి తగ్గుతుంది.సమతుల్య ఆహారంలో సరైన మొత్తంలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్ మరియు కొవ్వు ఉండాలి అని లైఫ్‌లైన్ లాబొరేటరీ వ్యవస్థాపకురాలు మరియు రోగ నిపుణుడు డాక్టర్ అంజలి మిశ్రా సలహా ఇస్తున్నారు. మరియు ఈ పోస్ట్‌లో, అతను పోషకాలను అందించడంలో వారి పాత్రను చర్చించాడు. దాని గురించి ఇక్కడ చూద్దాం.

**ప్రోటీన్లు**

ప్రోటీన్లు సాధారణంగా 20 అమైనో ఆమ్లాలతో తయారవుతాయి. అవి మన శరీర నిర్మాణ వస్తువులు. కాబట్టి మన శరీరం బాగా ఎదగాలంటే ప్రోటీన్లు కావాలి. అమైనో ఆమ్లాలు 3 రకాలుగా విభజించబడ్డాయి.

**1. ముఖ్యమైన అమైనో ఆమ్లాలు**

మన శరీరం అవసరమైన అమైనో ఆమ్లాలను స్వయంగా ఉత్పత్తి చేసుకోదు. బదులుగా, ఈ ఆమ్లాలు మనం తినే ఆహారాల నుండి పొందబడతాయి.

**2. అవసరం లేని అమైనో ఆమ్లాలు**

మన శరీరం మనం తినే ఆహారాన్ని జీర్ణం చేస్తుంది మరియు వాటి నుండి ప్రోటీన్‌ను సంగ్రహిస్తుంది. ప్రోటీన్ తీసుకున్నప్పుడు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఏర్పడతాయి. ఆ ముఖ్యమైన అమైనో ఆమ్లాల నుండి మన శరీరం అనవసరమైన అమైనో ఆమ్లాలను ఉత్పత్తి చేస్తుంది.ప్రపంచ అల్జీమర్స్ డే: ఈ వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన విషయాలుప్రపంచ అల్జీమర్స్ డే: ఈ వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన విషయాలు

**3. షరతులతో కూడిన అమైనో ఆమ్లాలు**

మనం అనారోగ్యంతో ఉన్నప్పుడు, ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి మనకు ఈ పరిమిత అమైనో ఆమ్లాలు అవసరం.

బీన్స్ – ఫ్రెంచ్ బీన్స్, కిడ్నీ బీన్స్, బ్లాక్ బీన్స్, రెడ్ బీన్స్, ఫ్లాట్ బీన్స్, స్ప్లిట్ బీన్స్, అన్ని రకాల కాయధాన్యాలు, బెంగాల్ గ్రాము మరియు చనా వంటి బీన్స్‌లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి.గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ – బచ్చలికూర, కాలే మరియు సోయా వంటి గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ కూడా ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి.బీన్స్ – ఫ్రెంచ్ బీన్స్, కిడ్నీ బీన్స్, బ్లాక్ బీన్స్, రెడ్ బీన్స్, ఫ్లాట్ బీన్స్, స్ప్లిట్ బీన్స్, అన్ని రకాల కాయధాన్యాలు, బెంగాల్ గ్రాము మరియు చనా వంటి బీన్స్‌లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి.గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ – బచ్చలికూర, కాలే మరియు సోయా వంటి గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ కూడా ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి

**విటమిన్లు**

విటమిన్లను సూక్ష్మపోషకాలు అంటారు. ఇవి మన శరీరానికి తక్కువ మొత్తంలో అవసరం. మన శరీరం స్వయంగా విటమిన్లను ఉత్పత్తి చేసుకోదు. కాబట్టి మీరు తినే ఆహారం నుండి విటమిన్లు పొందవచ్చు.మన శరీరం సరిగ్గా పనిచేయడానికి విటమిన్లు చాలా ముఖ్యమైనవి. ముఖ్యంగా, మనం తినే ఆహారం నుండి శక్తిని ఉత్పత్తి చేయడం, రోగనిరోధక శక్తిని పెంచడం, కొత్త ఎర్ర రక్త కణాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థను నిర్వహించడం, పోషకాలను గ్రహించడం మరియు నిల్వ చేయడం, ఎముకలను బలంగా ఉంచడం, గాయాలను నయం చేయడం, సెల్యులార్ దెబ్బతినడం, రక్తనాళాల గోడలకు మద్దతు ఇవ్వడం మరియు దంతాలను బలపరుస్తుంది.విటమిన్లు అవసరం.విటమిన్లలో యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి గాలి, ఆహారం మరియు నీరు వంటి వాతావరణంలో అవాంతరాల వల్ల మన శరీరంలో ఏర్పడే హానికరమైన ఫ్రీ రాడికల్స్. ఇవి మనకు చాలా త్వరగా వృద్ధాప్య రూపాన్ని అందిస్తాయి. కానీ విటమిన్లు ఈ ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. ఇది కంటి చూపును కూడా మెరుగుపరుస్తుంది. ఇవి ప్రాణాంతక క్యాన్సర్లు మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. కొవ్వు కణజాలం మరియు కాలేయం మన శరీరంలో విటమిన్లను చాలా కాలం పాటు నిల్వ చేస్తుంది.విటమిన్ లోపం ఉంటే శరీరంలో రకరకాల వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా, పుట్టుకతో వచ్చే శారీరక లోపాలు, రక్తహీనత, గజ్జి లేదా దద్దుర్లు, ఎముక వ్యాధులు (వంగిన కాళ్లు) మరియు పుట్టుకతో వచ్చే దృష్టి లోపం వంటి సమస్యలు వస్తాయి.

# గంగారెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ - ఎస్సై నిర్లక్ష్యం వల్లే గంగారెడ్డి హత్య : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల, :** హత్యకు గురైన కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ మారు గంగారెడ్డి కుటుంబానికి కాంగ్రెసు పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. గంగారెడ్డి హత్యకు గురైన విషయాన్ని తెలుసుకున్న లక్ష్మన్ కుమార్ నియో జకవర్గంలో తన పర్యటనను రద్దు చేసుకుని హుటాహుటిన జగిత్యాలకు చేరుకుని జీవన్ రెడ్డితో కలిసి పోస్ట్ మార్టం గదిలో ఉన్న గంగా రెడ్డి మృతదేహాన్ని చూసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.మృతుడు గంగారెడ్డిని క్రిమినల్ చంపుతానని పోస్టులు పెట్టిన చర్యలు తీసుకో వాలని జగిత్యాల రూరల్ ఎస్సైకి వివరించిన అతనిపై చర్యలు తీసుకోకపోవడం తోనే ఈ దారుణం జరిగిందని, చాలా బాధాకర మని పేర్కొన్నారు. కాంగ్రెసు కార్యకర్త హత్యకు గురికావడాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జీర్ణించుకో లేకపోతున్నారని ఆయన ఆవేదనను అర్థం చేసు కున్నానని విప్ వివరించారు. కాంగ్రెసు కార్య కర్తలు భయపడాల్సిన అవసరంలేదని పార్టీ అండగా నిలుస్తున్నదన్నారు. గంగారెడ్డిని చంపు తానని బహిరంగంగా నిందితుడు పేర్కొన్నప్పటికి రూరల్ ఎస్సై పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయ డం వల్లే ఇంత దారుణం జరిగిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

నిందితుడిగా అనుమా నిస్తున్న వ్యక్తి రెండు రోజుల క్రితం జగిత్యాల రూరల్ ఎస్సైతో మాట్లాడినట్లు మాకు సమాచా రం ఉందని ఎస్సై కాల్ డేటా కాల్ డేటా పరిశీ లించాలని పోలీసులను జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. హత్య వెనుక ఎంత పెద్దవా రున్న చర్యలు తీసుకోవాలని, ఈ విషయమై ఇంటెలి జెన్స్ ఐజి,డిఐజి లకు ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్సీ తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు, సీఎం సలహాదా రుడి దృష్టికి తీసుకెళ్లానని స్పష్టం చేశారు.

# ఓదెల మండల కేంద్రంలోని రోడ్లకు మహార్దశ

## అభివృద్ధిలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వంలో హయంలో రోడ్ల అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం చిత్తశు ద్ధితో ఉందని ఎంఎల్ఏ విజయ రమణారావు అన్నారు. మంగళవారం ఓదెల మండలం కేంద్రంలోని మడక నుండి ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయం వెళ్లే ప్రధానమైన రహదారి వెడల్పు కోసం గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం రోడ్డు వెడల్పుతో పాటు డ్రైనేజీ నిర్మాణం కోసం ముందుకు పోవడం జరుగుతుందని,రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లకు సంబంధిత శాఖ అధికారులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో, గ్రామస్తులతో కలిసి ఎంఎల్ఏ పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓదెల గ్రామస్తుల సహకారంతో రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరగలానే ఆకాంక్షతోని,



గ్రామంలో పెద్దలందరు కూడా ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.అలాగే గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీవో, కార్యదర్శి, కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,ఓదెల మాజీ సర్పంచ్ మహేందర్, చీకట్ల మొండయ్య, ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎంపీ ఈటెల రాజేందర్



**జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కుల గూడెం ఆంజనేయ స్వామి ఆలయంలో పూజా రిగా పనిచేస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన వేద బ్రాహ్మణుడు తులసి రఘురామ శర్మ నాడీ వ్యవస్థలో తీవ్ర ప్రభావం చూపే జి బి ఎస్ వ్యాధికి గురై హైదరాబాదులోని యశోద హాస్ప టల్లో చికిత్స నిమిత్తమై తరలించగా వైద్యానికి అయ్యే ఖర్చు 20 లక్షల రూపాయలు అవుతా యని వైద్యులు చెప్పడంతో అంత డబ్బు కట్ట లేని ఆ నిరుపేద కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది. జమ్మికుంట పట్టణంతో పాటు పలు గ్రామాలకు చెందిన వ్యాపారులు మానవత్వం చాటుకున్న వారికోసం వారికి తోచినంత సహాయాన్ని ఫోన్ పే ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు కాగా వైద్యం కోసం మరింత డబ్బులు కావడంతో పూజారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మోత్కుల గూడెం గ్రామానికి చెందిన ఈటెల అభిమానులు బిజెపి శ్రేణులు ఈ విషయాన్ని మాజీ మంత్రి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి తెలియజేశారు. వెంటనే స్పందించిన ఈటల రాజేందర్ పూజారికి వైద్యం అందించాలని ఆ వైద్యానికి అయ్యే ఖర్చులను తానే భరిస్తా నని చెప్పి తన ఉదారతను చాటుకు న్నారు ప్రాణాపాయ స్థితిలో ఉన్న పూజారి కుటుంబానికి ఈటెల అండగా నిలబడ్డా రని ఈ కార్యక్రమంలో తులసి రాజేందర్ శర్మ బిజెపి నాయకులు ఊడుగుల మహేందర్ పొనగంటి రవికుమార్ ఆకుల పోచయ్య రావుల మహిపాల్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**జనం మెచ్చిన నేత ఈటల రాజేందర్...**

హుజురాబాద్ నియోజకవర్గం లో ఈటెల రాజేందర్ పేరు చెబితే ఇప్పటికి కూడా ఆయన అభిమానులు ప్రజలు చేతులెత్తి మొక్కుతారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ళు ఏ పార్టీ వారు మన పార్టీ వారైనా అని చూడకుండా కష్టం వచ్చిందంటే మీకు అండగా నేను ఉన్నాను అంటూ ఎన్నో కుటుంబాలకు ఎంతో మందికి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందించి వారి కుటుంబాల్లో ఆనందం నింపిన గొప్ప మనసున్న మహారాజు ఈటల రాజేందర్. ఇప్పటికీ ఈటల రాజేందర్ హుజరాబాద్ నియోజకవర్గం తో సంబంధం లేకున్నప్పటికీ ఇక్కడి నుండి వెళ్లి ఈటెల ను కలిస్తే వారిని కాదనకుండా తనకు తోచిన సహాయం చేస్తూ ఆయన గొప్పతనాన్ని చాటుకుంటున్నారు. ఓట్ల సమయంలో ప్రజలతో పని తప్ప ప్రజల కష్టాలను పట్టించుకునే నాయకుడే లేడు. ఒక నిరుపేద కుటుంబానికి చెందిన పేద బ్రాహ్మణుడు ఖరీదైన వ్యాధితో బాధపడుతూ అపన్న హస్తం కోసం ఎదురుచూస్తూ సోషల్ మీడియా ద్వారా పత్రికాముఖంగా సహాయం చేయాలని ఆ పూజారి కుటుంబం వేడుకున్నప్పటికీ ఏ ఒక్క నాయకుడు కూడా స్పందించకపోవడం శోచనీయం. ఈ విషయాన్ని ఈటల రాజేందర్ కు ఆయన అభిమానులు తెలపడంతో వెంటనే స్పందించిన ఈటల పూజారి వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం



నేనే భరిస్తానని వైద్యం అందించి ఆయన ప్రాణాలను కాపాడాలని డాక్టర్లకు సూచించిన మానవతా వాది ఈటల రాజేందర్. ఇలాంటి నాయకులను ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారు. మొదటి నుండి కూడా ఈటల రాజేందర్ అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఆర్ వి ఎం హాస్పిటల్ లో ఉచిత వైద్య సేవలు అందించి ఎంతోమంది రోగులకు మెరుగైన వైద్యం అందించారు. రాజకీయాలకు అతీతంగా అడిగిన వెంటనే సహాయం అందించిన ఈటెల రాజేందర్ ను ఈ ప్రాంత వాసులు దేవుడని చేతులెత్తి మొక్కు తున్నారు.

# బంగారుపతకం సాధించిన భద్రాద్రి పోలీసు జాగిలం 'జూనో'

**అభినందించిన భద్రాద్రి ఎస్పి రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ - 2024 పోటీల్లో పేలుడు పదార్థాలు (ఎక్సప్లో జీవ్స్)ను కనిపెట్టే విభాగంలో భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పోలీస్ జాగిలం జూనో బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా ఎస్పి రోహిత్ రాజు మంగళవారం జూనోని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో మొత్తం 21 పోలీస్ జాగిలాలు పాల్గొనగా అందులో జూనో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించడం చాలా సంతోషంగా ఉందని ఈ ఎస్పి తెలిపారు. జూనో హ్యాండ్లర్ హుస్సేన్‌ను కూడా ప్రశంసించారు. ఇదే విధంగా జాతీయ స్థాయిలో కూడా తన ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి బంగారు పతకాన్ని సాధిం చే విధంగా శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఈ విధంగా బంగారు పతకం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చినందుకు జూనోకు ఎస్పి రివార్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, ఆర్ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.





## పాట్టేల్ ప్రమోషన్లలో అనన్య నాగళ్ల

**ఓ మంచి చిత్రం... ఆదరించడని వినతి**

అనన్య నాగళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'పొట్టేల్' అక్టోబర్ 25న విడుదల కానున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. కమిట్‌మెం ట్‌ను ఎదుర్కొన్నారాఅన్న సామాజిక మాధ్యమాల వేదిక గానూ తీవ్ర చర్చకు దారి తీసింది. తాజాగా ఈ అంశంపై అనన్య మాట్లా డారు. ఇంత డైరెక్ట్‌గా వేదికపై ఉన్న నటిని సున్నితమైన అంశంపై ఎలా ప్రశ్నించారని ఇంటికి వెళ్లాక కూడా ఆలోచించాను. అప్పుడు నాకు ఒక్కటే అనిపిం చింది. 'సంస్కారం అనేది ఉంటే ఇలాంటి ప్రశ్నలు వేయరు కదా' అనుకున్నా. నటిగా గుర్తింపు తెచ్చుకో వాలనేది నా కల. 5 సంవత్సరాల నుంచి దీని కోసం నేను ఇంట్లో ఫైట్ చేస్తున్నా. 'ఇండస్ట్రీలోకి వెళ్లి కుటుంబం పరువు తీసేసింది' అని కొందరు ఆలోచిస్తుంటారు. కానీ, 'పొట్టే ల్' చూసిన తర్వాత మా ఇంట్లో వాళ్లందరూ గర్వంగా ఫీలవుతారనుకున్నా. 'ఇంత గొప్ప సినిమాలో మా అమ్మాయి నటించింద'ని మా అమ్మ అందరితో చెబుతారని చాలా ఆనందించాను. అలాంటప్పుడు ఈ ప్రశ్న వేసి ఆనందం లేకుండా చేశారు. ఇప్పుడు నేను సక్సెస్ అయినా.. కమిట్‌మెంట్‌కు అంగీకరించాను కాబట్టి సక్సెస్ అయ్యా నని అందరూ అనుకుంటారు. ఇప్పుడు మళ్లీ బంధువులందరూ ఇదే విష యం మా అమ్మను అడు గుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృ దయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్నీ గౌరవించండని పేర్కొన్నారు.

## లక్కీ భాస్కర్‌గా వస్తున్న దుల్కర్ సల్మాన్



దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీభాస్కర్'. అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దుల్కర్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన అనారోగ్యం వల్ల 'లక్కీభాస్కర్' షూట్‌లో జాప్యమైందన్నారు. సినిమాల మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకోవడం నాకు నచ్చదు. ఈ ఏడాది మరో రెండు సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల వల్ల ఒక సినిమా క్యాన్సిల్ అయింది. మరొకటి చివరి నిమిషంలో వర్క్‌వుట్ కాలేదు. నా అనారోగ్యం కారణంగా 'లక్కీభాస్కర్' షూటింగ్ కూడా ఆలస్యమైంది. ఈ టీమ్ అంతా నాకు ఎంతో సపోర్ట్ చేసింది. దర్శకనిర్మాతల దగ్గర నుంచి లైట్‌మెన్ వరకు అందరూ నన్ను జాగ్రత్తగా చూసుకున్నారు. 'షూటింగ్ ఆపేద్దాం.. ఇంటికి వెళ్లండి' అని చెప్పేవారు. కానీ, అంత పెద్ద భారీ సెట్ వేసి చిత్రీకరణ చేస్తున్నప్పుడు నా కోసం అది ఆగిపోకూడదు కదా.. అందుకే ఎంత నొప్పిగా ఉన్నా షూటింగ్‌లో పాల్గొన్నా' అని దుల్కర్ చెప్పారు.

## రికార్డ్ ప్రీ రిలీజ్ బిజినెస్..

**తొలి భారతీయ సినిమాగా అల్లు అర్జున్ పుష్ప 2 ది రూల్..!**

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం పుష్ప 2 ది రూల్ సుకు మార్ దర్శకత్వం వహిస్తున్నాడు. సీక్వెల్‌లో కన్న డ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. విడుదల తేదీ దగ్గర పడు తున్న నేపథ్యంలో ఏదో ఒక వార్తతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. తాజాగా ప్రీ రిలీజ్ బిజినెస్‌లో టాప్ ప్లేస్‌లో నిలిచి సరికొత్త బెంచ్ మార్క్ నమోదు చేసిందన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా రూ.1000 కోట్లకుపైగా ప్రీ రిలీజ్ బిజినెస్‌తో అరుదైన రికార్డును నమోదు చేసినట్టు ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. ఈ బిజినెస్‌లో కేరళ-రూ.20 కో ట్లు, రూ.120 కోట్లు, రూ.275 కోట్లు, రూ.65 కోట్లు, రూ.85 కోట్లుగా నమోదైన ట్టుగా ఇన్‌సైడ్ టాక్. ఈ మొత్తంలో నాన్ థియాట్రి కల్ రైట్స్ రూ.460 కోట్లు , డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్- రూ.275 కోట్లు, శాటిలైట్ రైట్స్- రూ.120 కోట్లు, మ్యూజిక్ రైట్స్ - రూ.65 కోట్లు. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## 31న వస్తున్న కిరణ్ అబ్బవరం క... మూవీ



కిరణ్ అబ్బవరం కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ క . సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్నారు. 1970స్ ఆంధ్రప్రద ేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కు తున్న ఈ చిత్రం అక్టోబర్ 31న దీపావళి కానుకగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్ లాంచ్ చేయనున్నారు మేకర్స్. మిస్టరీ, థ్రిల్లింగ్, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో క ప్రపంచంలో మిమ్మల్ని ముంచెత్తడానికి అంతా సిద్ధంగా ఉంది.. అంటూ ట్రైలర్‌ను అక్టోబర్ 24న లాంచ్ చేయనున్నట్టు ప్రకటిం చారు. డార్క్ షేడ్స్‌లో ఎండిన చెట్ల మధ్యలో అనుమానాస్పద ఆకారం.. దానిపై గొడ్డలి లాంటి ఆయుధం నీడ కనిపిస్తున్న విజువల్స్ ట్రైలర్‌తో పాటు సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. టైం ట్రావెల్ స్టోరీ చుట్టూ తిరిగే క చిత్రం నుంచి విడుదలైన రషెస్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణెళిశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్

# 'బేర్'మన్న ఇండెక్స్‌లు..

## ఒక్క రోజే రూ.9.19 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద హాంఫట్..!

దేశీయ స్టాక్ మార్కెట్లు 'బేర్' మనడంతో మంగళవారం ఒక్కరోజే దేశీయ ఇన్వెస్టర్ల సంపద రూ.9.19 లక్షల కోట్లు హరించుకుపో యింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ మంగళ వారం 930.55 పాయింట్ల నష్టంతో 80,2 20.72 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1001.74 పాయింట్ల పతనంతో 80,149.53 పాయింట్లకు చేరు కుంది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9,19,374.52 కోట్లు నష్టపోయి రూ.4,44,45,649.22 కోట్ల (5.29 లక్షల కోట్ల డాలర్లు) వద్ద స్థిర పడింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐలు) విక్రయించకపోయినా, దేశీయ ఇన్వెస్టర్లలోనే అనిశ్చితి నెలకొంది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30లో మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఇండస్ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, లార్సెన్ అండ్ టర్బో, ఎన్టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ భారీగా నష్టపోయాయి.



బీఎస్ఈ-30 లోని 3428 స్టాక్స్ నష్టపోగా, 559 షేర్లు లాభంతో ముగి శాయి. మరో 71 షేర్లు యధాతథంగా స్థిర పడ్డాయి. బీఎస్ఈ స్మాల్ క్యాప్ 3.81 శాతం, బీఎస్ఈ మిడ్ క్యాప్ 2.52 శాతం నష్టంతో ముగిశాయి. ఇండస్ట్రీయల్ సెక్టర్ 3.51 శాతం, రియాల్టీ 3.29, మెటల్ 2.99, కమోడిటీస్ 2.80, పవర్ 2.64, యుటిలిటీస్ 2.84, టెలీ కమ్యూనికేషన్ 2.63, కన్జూమర్ డిస్క్రిషనరీ 2.54 శాతం నష్టాలతో ముగిశాయి.

# దీపావళికల్లా బంగారం లక్ష.. సామాన్యులకు షాక్..?!

ఫెస్టివ్ సీజన్, మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు భగభగ మండుతున్నాయి. అనునిత్యం కొత్త రికార్డులు నెలకొల్పుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.350 వృద్ధి చెంది ఫ్రెష్ ఆల్ టైం రికార్డు ధర రూ.81 వేల మార్క్‌కు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1500 పెరిగి రూ.లక్ష మార్కును దాటేసింది. వరుసగా ఐదో రోజు కిలో వెండి ధర రూ.1,500 వృద్ధితో రూ.1.01 లక్షలకు చేరుకున్నది. సోమవారం కిలో వెండి ధర రూ.99,500 వద్ద స్థిర పడింది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే దీపావళి నాటికి కిలో వెండి ధర రూ.1.1 లక్షలు, తులం బంగారం ధర రూ.లక్షకు చేరుతుందని ఇన్వెస్టర్లు అంచనా వేస్తున్నారు. 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం సోమవారం 79,650 వద్ద నిలిచింది. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ తులం ధర రూ.78,247 పలికితే, డిసెంబర్ డెలివరీ కిలో వెండి ధర రూ.98,330 వద్ద నిలిచింది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్




ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం 2747.10 డాలర్లు, ఔన్స్ వెండి ధర 34.41 డాలర్లు పలికాయి.

# ఇన్వెస్టర్లకు ఎదురుదెబ్బ

## తొలి రోజే ఏడు శాతం నష్టపోయిన హ్యుండాయ్..!


దేశీయ స్టాక్ మార్కెట్లలో హ్యుండాయ్ మోటార్ ఇండియా మంగళవారం లిస్టయింది. అయితే ఇష్యూ ధర కంటే ఎన్ఎస్ఈలో ఆరు శాతం నష్టంతో ట్రేడయింది. దక్షిణ కొరియా ఆటోమొబైల్ దిగ్గజం హ్యుండాయ్ మోటార్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా షేర్ ఐపీఓలో రూ.1960గా నిర్ణయించగా, మంగళవారం రూ.1844.65 వద్ద ట్రేడయింది. హ్యుండాయ్ మోటార్ ఇండియాలో హ్యుండాయ్ మోటార్ కార్పొరేషన్ తన 17.5 శాతం వాటాను విక్రయించింది. మంగళవారం స్టాక్ ధర రూ.1,934 వద్ద ట్రేడయింది. ఇక ట్రేడింగ్ ముగిసే సమయానికి హ్యుండాయ్ మోటార్ షేర్ విలువ 7.1 శాతం నష్టంతో రూ.1820.40 వద్ద సెటిలైంది. బీఎస్ఈలో ఇంట్రాడే ట్రేడింగ్ లో స్వల్పంగా రూ.1968.80 లకు పెరిగి, రూ.1,807.05లతో కనిష్టానికి పడిపోయింది. 330 కోట్ల డాలర్ల నిధుల సేకరణ లక్ష్యంతో హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓకు వెళ్లింది. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి.





## 31న వస్తున్న కిరణ్ అబ్బవరం క... మూవీ


కిరణ్ అబ్బవరం కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ క . సుజిత్–సందీప్ డైరెక్ట్ చేస్తున్నారు. 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం అక్టోబర్ 31న దీపావళి కానుకగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్ లాంచ్ చేయనున్నారు మేకర్స్. మిస్టరీ, థ్రిల్లింగ్, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో క ప్రపంచంలో మిమ్మల్ని ముంచెత్తడానికి అంతా సిద్ధంగా ఉంది.. అంటూ ట్రైలర్‌ను అక్టోబర్ 24న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. డార్క్ షేడ్స్‌లో ఎండిన చెట్ల మధ్యలో అనుమానాస్పద ఆకారం.. దానిపై గొడ్డలి లాంటి ఆయుధం నీడ కనిపిస్తున్న విజువల్స్ ట్రైలర్‌తోపాటు సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. టైం ట్రావెల్ స్టోరీ చుట్టూ తిరిగే క చిత్రం నుంచి విడుదలైన రషెస్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణెళిశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యా?మ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## పొట్టేల్ ప్రమోషన్లలో అనన్య నాగళ్ల

### ఓ మంచి చిత్రం ..ఆదరించడని వినతి

అనన్య నాగళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'పొట్టేల్' అక్టోబర్ 25న విడుదల కానున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. కమిట్‌మెంట్‌ను ఎదుర్కొన్నారా అన్న సామాజిక మాధ్యమాల వేదికగానూ తీవ్ర చర్చకు దారి తీసింది. తాజాగా ఈ అంశంపై అనన్య మాట్లాడారు. ఇంత డైరెక్ట్‌గా వేదికపై ఉన్న నటిని సున్నితమైన అంశంపై ఎలా ప్రశ్నించారని ఇంటికి వెళ్లాక కూడా ఆలోచించాను. అప్పుడు నాకు ఒక్కటే అనిపించింది. 'సంస్కారం అనేది ఉంటే ఇలాంటి ప్రశ్నలు వేయరు కదా' అనుకున్నా. నటిగా గుర్తింపు తెచ్చుకోవాలనేది నా కల. 5 సంవత్సరాల నుంచి దీని కోసం నేను ఇంట్లో ఫైట్ చేస్తున్నా. 'ఇండస్ట్రీలోకి వెళ్లి కుటుంబం పరువు తీసేసింది' అని కొందరు ఆలోచిస్తుంటారు. కానీ, 'పొట్టేల్' చూసిన తర్వాత మా ఇంట్లో వాళ్లందరూ గర్వంగా ఫీలవుతారనుకున్నా. 'ఇంత గొప్ప సినిమాలో మా అమ్మాయి నటించింద'ని మా అమ్మ అందరితో చెబుతారని చాలా ఆనందించాను. అలాంటప్పుడు ఈ ప్రశ్న వేసి ఆనందం లేకుండా చేశారు. ఇప్పుడు నేను సక్సెస్ అయినా.. కమిట్‌మెంట్‌కు అంగీకరించాను కాబట్టి సక్సెస్ అయ్యానని అందరూ అనుకుంటారు. ఇప్పుడు మళ్లీ బంధువులందరూ ఇదే విషయం మా అమ్మను అడుగుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృదయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్నీ గౌరవించండని పేర్కొన్నారు.




## లక్కీ భాస్కర్‌గా వస్తున్న దుల్కర్ సల్మాన్


దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీభాస్కర్'. అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దుల్కర్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన అనారోగ్యం వల్ల 'లక్కీభాస్కర్' షూట్‌లో జాప్యమైందన్నారు. సినిమాల మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకోవడం నాకు నచ్చదు. ఈ ఏడాది మరో రెండు సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల వల్ల ఒక సినిమా క్యాన్సిల్ అయింది. మరొకటి చివరి నిమిషంలో వర్క్‌వుట్ కాలేదు. నా అనారోగ్యం కారణంగా 'లక్కీభాస్కర్' షూటింగ్ కూడా ఆలస్యమైంది. ఈ టీమ్ అంతా నాకు ఎంతో సపోర్ట్ చేసింది. దర్శకనిర్మాతల దగ్గర నుంచి లైట్‌మెన్ వరకు అందరూ నన్ను జాగ్రత్తగా చూసుకున్నారు. 'షూటింగ్ ఆపేద్దాం.. ఇంటికి వెళ్లండి' అని చెప్పేవారు. కానీ, అంత పెద్ద భారీ సెట్ వేసి చిత్రీకరణ చేస్తున్నప్పుడు నా కోసం అది ఆగిపోకూడదు కదా.. అందుకే ఎంత నొప్పిగా ఉన్నా షూటింగ్‌లో పాల్గొన్నా' అని దుల్కర్ చెప్పారు. ఈ విషయంపై వెంకీ అట్లూరి మాట్లాడుతూ.. 'సాధారణంగా నటీనటులు 10 గంటలు పని చేయగలరు. కానీ, దుల్కర్ ఒక్కోరోజు 15 గంటల దాకా వర్క్ చేశారు. ఆయన బాధ చూసి మేము ఇబ్బంది పెడుతున్నామేమో అనిపించింది. షూటింగ్ కంటే ఆరోగ్యం ముఖ్యమని ఎన్నోసార్లు చెప్పాం. అయినా వినలేదు. సినిమాపై దుల్కర్‌కు ఉన్న అంకితభావం అలాంటిది. మేమంతా ఒకే కుటుంబంలా ఉంటాం' అని వివరించారు. 'లక్కీభాస్కర్' విషయానికొస్తే.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో డ్రామా థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. దుల్కర్ టైటిల్ రోల్‌లో కనిపించనుండగా.. మీనాక్షి చౌదరి , అయేషా ఖాన్ కీలకపాత్రల్లో నటించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ఈ చిత్రం విడుదల కానుంది. దీని గురించి నిర్మాత మాట్లాడుతూ.. బ్యాంకింగ్ నేపథ్యంలో కుటుంబ భావోద్వేగాలతో నడిచే ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందన్నారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.



# రంగస్థలం తరవాత అంతటి సినిమా

### పొట్టేల్ మేవీపై దర్శకుడు సందీప్ వంగా

రంగస్థలం చిత్రం తరవాత అంత మంచి కథతో వస్తున్న చిత్రం పొట్టేల్ అని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా అన్నారు. యువచంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో సాహిత్ మోత్కూరి రూపొందించిన సినిమా 'పొట్టేల్' ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సోమవారం నిర్వహించారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న కథను తెరకెక్కిస్తున్నానంటూ సాహిత్ ఓ రోజు నాకు చెప్పాడు. అది వినగానే 'ఇది చిన్న కథ కాదు పెద్దది' అని అనిపించింది. సినిమా చూశా. నాకు నచ్చింది. ఇలా ఉంటుందని నేను ఊహించలేదు. అందరూ చక్కగా నటించారు. మీకూ నచ్చుతుందని భావిస్తున్నా. ఇటీవల యంగ్ డైరెక్టర్లు ఎవరూ ఇలా పూర్తిస్థాయి గ్రామీణ నేపథ్యంతో సినిమా చేయలేదనుకుంటున్నా. ఆ బ్యాక్‌డ్రాప్‌లో 'రంగస్థలం' తర్వాత నేను చూసిన సినిమా ఇదే. చిన్న సినిమాని ప్రోత్సహించండి అని సందీప్ రెడ్డి ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.ఇందులో నటించిన వారంతా గర్వపడే చిత్రమిది. మేమంతా కెరీర్ బెస్ట్ పెర్ఫామెన్స్ ఇచ్చాం. గొప్ప సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నటించినందుకు నాకంటే ఎక్కువగా మా అమ్మ గర్వంగా ఫీలవుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృదయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్నీ గౌరవించండి అని నటి అనన్య నాగళ్ల పేర్కొన్నారు. తన కుమార్తెను చదివించాలనుకునే ఒక గొర్రెల కాపరి కథ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. ఫస్ట్ కథ విన్నా.. ఓ చిన్న కథ చేసుకున్నానని చెప్పిండు. కథ విన్న తర్వాత తెలిసింది చిన్న కథ కాదు.. పెద్దది.. సినిమా చూశాచాలా బాగా నచ్చింది. రెండు పాటలు చాలా బాగా నచ్చాయి. ట్రైలర్ కూడా బాగుంది. అజయ్ మాత్రం భయపెట్టించి వదిలి పెట్టారు. నేను సినిమా చూసిన అని చెప్పట్లేదు. ఇంత బాగా చేస్తారని నేను ఊహించలేదు. ఎందుకంటే చిన్న సినిమా అన్నడు.. నాకు పెద్ద బ్జడెట్ కనిపించింది. ఎట్ల తీస్తడో అనుకున్న. అతన్ని నమ్మిన నిర్మాత సేఫ్ అని.. పెద్ద మనసుతో చేసిన చూసిన సినిమా ఇది. చూసిన అని డబ్బా కొట్టడం కాదు.. అందరికీ బాగా నచ్చుతుంది. ఇప్పుడున్న యువ దర్శకుల్లో ఇలా గ్రామానికి వెళ్లి సినిమా తీయడం ఈ మధ్య కాలంలో నేను చూడలేదు. అక్టోబర్ 25న మీ ముందుకొస్తుంది.. అందరూ చిన్న సినిమాను ప్రోత్సహించండని విజ్ఞప్తి చేశాడు. ఈ మూవీలో అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com